


**స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం**

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

**శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి**

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 40 | ది. 12-5-2026 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 40 | Date : 12-5-2026 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## పటాన్‌చెరులో 2కోట్ల విలువైన 400 కిలోల గంజాయి స్వాధీనం

**కూకట్ పల్లి,మే 11 (వార్తాప్రభ) :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో 400 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.2 కోట్ల విలువైన ఈ కేసులో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి డీసీఎం, కారు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కూకట్‌పల్లి ఎస్ఓటీ, పటాన్‌చెరువు పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టారని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు. సరుకును మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన మనీషా పద్వాల్‌కు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు.

# ఉత్తమ పాలసీలతోనే ఏపీకి పెట్టుబడులు

- ఏపీని చూడండి - పెట్టుబడులు పెట్టండి
- ప్రభుత్వం- పరిశ్రమలు- విద్యా సంస్థల ఉమ్మడి కృషితోనే అభివృద్ధి
- ప్రధాని మోదీ 8 అంశాల నేషనల్ మిషన్ అనుసరిద్దాం
- ఆదాయం లేకుండా సంక్షేమం సాధ్యం కాదు
- ఢిల్లీలోని సీఐఐ బిజినెస్ సమ్మిట్ లో సీఎం చంద్రబాబు పిలుపు




**ఢిల్లీ,మే 11 (వార్తాప్రభ) :** ఉత్తమ పాలసీల రూపకల్పనతోనే ఏపీకి పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించగలుగుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సీయింగ్ ఈజ్ బిలీఫ్ అనే విధానంలో ఏపీకి ఒక్కసారి వచ్చి చూసి అప్పుడు పెట్టుబడులు పెట్టాలని ఆయన పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఢిల్లీలోని తాజ్ ప్యాలస్ లో భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన యాన్యువల్ బిజినెస్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై కీలక ప్రసంగం చేశారు. దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో ఏపీ 25 శాతం మేర పెట్టుబడులను ఆకర్షించగలిగిందని ఆయన వివరించారు. గడచిన 23 నెలల్లో 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని.. తద్వారా 24 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అన్నారు. భవిష్యత్ అవసరాలను అంచనా వేసి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ లాంటి సంస్థలతో కలిసి క్వాంటం కంప్యూటింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు. ఇప్పటికే క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీని కూడా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. త్వరలో క్వాంటం కంప్యూటర్ కు అవసరమైన పరికరాలను కూడా ఉత్పత్తి చేసేలా కార్యాచరణ ప్రారంభించామని పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన రాష్ట్రంగా ఏపీలో ఎంఎస్ఎంఈలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానాన్ని అమలు చేస్తున్నట్టు వివరించారు. ఏపీ ప్రజలు కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయటంలో ఎప్పుడూ ముందు ఉంటారని అందుకే వారికి ఆంధ్రాప్రెన్యూర్స్ అనే పేరు వచ్చిందని అన్నారు. సీఐఐ సంస్థ అమరావతిలో గ్లోబల్ లీడర్షిప్ సెంటర్ ఏర్పాటుకు ముందుకు రావటం సంతోషదాయకమన్నారు. ఏపీలో క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ , డ్రోన్స్ ఏరోస్పేస్, డిఫెన్స్ తదితర రంగాల పరిశ్రమల్ని పెట్టుబడుల్ని ఆకర్షించేలా వివిధ పాలసీలను అమలులోకి తెచ్చామని.. ఏపీలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు.

**ప్రధాని మిషన్ ను ముందుకు తీసుకెళ్దాం..** దేశంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణలు మనకు అవకాశాలు తెచ్చిపెట్టాయని సీఎం వ్యాఖ్యానించారు. దేశ, రాష్ట్ర ప్రయోజనాలే తన అజెండా అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వివిధ రంగాల్లోని గ్లోబల్ ట్యాలెంట్ దేశ లక్ష్యాలు సాధించటంలో కీలకంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ సుస్థిరమైన ప్రభుత్వాలు ఉన్నాయని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో మంచి ఫలితాలు వచ్చాయని.. గతంలో ఆ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా ఉండేదని గత కొంతకాలంగా ఆ రాష్ట్రానికి అభివృద్ధి ఆలోచనలే లేకుండా పోయాయన్నారు. సంస్కరణల వాది అయిన ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందన్నారు. 8 అంశాలతో కూడిన నేషనల్ మిషన్ ను ప్రధాని మోదీ ప్రకటించారని దానిని అనుసరించి ముందుకు వెళ్దామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. బంగారం కొనుగోలును వాయిదా వేయటం, ఇంధనాన్ని పొదుపు చేయటం, ప్రతీ ఇల్లు, పరిశ్రమ, పొలం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలుగా మార్చటం, ప్రజా రవాణా వినియోగం లాంటి అంశాలను పాటించి వనరుల్ని సద్వినియోగం చేద్దామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## అమరావతిలో పుంగోల్ తరహా ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్!

- భారతదేశంలోనే మోడల్ టౌన్ షిప్ గా నిర్మాణం చేపడతాం
- ఆంధ్రప్రదేశ్ లో సింగపూర్ తరహా గ్లోబల్ మైస్ ఏర్పాటుకు చర్యలు
- జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి లోకేష్



**సింగపూర్,మే 11 (వార్తాప్రభ) :** సింగపూర్‌లోని పుంగోల్ జిల్లా తరహాలో అమరావతిలో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్... ఏపీలోని ఇతర పట్టణ ప్రాంతాలకు మాత్రమే కాకుండా, భారతదేశంలోనే ఒక మోడల్ టౌన్ షిప్ గా నిలుస్తుందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంకు నుండి అవసరమైన మద్దతు తీసుకోవడంతో పాటు విధివిధానాలను ఖరారును వేగవంతంగా చేయాల్సిందిగా జాయింట్ ఇంప్లిమెంటేషన్ వర్కింగ్ కమిటీని కోరారు. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృందం... సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ప్రతినిధులతో సింగపూర్ లో సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మీ మద్దతుతో అమరావతి ఆర్థిక ప్రాంతాన్ని అత్యుత్తమంగా అభివృద్ధి చేయాలని మేము కోరుకుంటున్నాం. అమరావతి ఎకనమిక్ రీజియన్ అభివృద్ధిలో ఆసక్తిగల భాగస్వాములను ఆహ్వానిస్తూ (ప్రతిపాదనల కోసం అభ్యర్థన) పై ఇప్పటికే నోటిఫికేషన్ జారీచేశాం. అమరావతి రాజధానికి ఇప్పుడు జాతీయ చట్టబద్ధత ఉంది. దీనివల్ల ఈ ప్రాంతంలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచుతుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి... సింగపూర్ ద్వారా ఆగ్నేయాసియా, తూర్పు ఆసియాల మధ్య వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి గల అవకాశాలను పరిశీలించండి. సింగపూర్ తరహాలో ఆంధ్రప్రదేశ్ కూడా ఒక గ్లోబల్ గమ్యస్థానంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## కార్మికుల సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం

**–ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,మే 11 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల స్థితిగతులను మెరుగు పరిచేందుకు, వారికి మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించేందుకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో కనీస వేతనాల సవరణపై కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ పమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాలుగా మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, లేబర్ కమిషనర్ దాసరి హరి చందన, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ సెక్రెటరి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తెలంగాణలో వేతనాల సవరణ శాస్త్రీయంగా ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా దేశంలోని ఇతర ప్రధాన రాష్ట్రాల్లో అమలవుతున్న కనీస వేతనాల విధానాలను కమిటీ కూలంకషంగా పరిశీలించింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా తీసుకురానున్న నూతన 'లేబర్ కోడ్' అంశాల ప్రభావం ఎలా ఉండబోతోందనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు.కార్మికుల వేతనాలను కేవలం అంకెల్లో కాకుండా, వారి వాస్తవ అవసరాలకు అనుగుణంగా సవరించాలని కమిటీ నిర్ణయించింది.

## 2027 జూన్ కి పోలవరం ప్రాజెక్టు పూర్తి..

- ప్రధాని మోదీ చేతుల మీదుగా జాతికి అంకితం.
- కేంద్ర జలశక్తి మంత్రితో సీఎం బృందం భేటీ.
- మీడియా తో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు.



**ఢిల్లీ,మే 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ని కరువు రహిత రాష్ట్రంగా మార్చే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం 2027 జూన్ నాటికి పూర్తవుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. అదే నెలలో గౌరవ ప్రధాని మోదీ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామన్నారు. కేంద్ర జల శక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ ను సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని బృందం సోమవారం ఆయన కార్యాలయం లో కలసి గంటపాటు చర్చలు జరిపారు. ఆ వివరాలను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఢిల్లీలో మీడియాకు వివరించారు. పోలవరం సత్వర పూర్తి కి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని జలశక్తి మంత్రి పాటిల్ సీఎం బృందానికి హామీ ఇచ్చారని రామానాయుడు చెప్పారు. అందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఐదేళ్ల జగన్ పాలనలో పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్థకమైపోయిందని అన్నారు. ఎప్పటికి అవుతుందో చెప్పలేమని చేతులెత్తేసిన దుస్థితి నుంచి పోలవరం ప్రాజెక్టు వచ్చే ఏడాది పూర్తి చేస్తామని సగర్వంగా ప్రకటిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని ముఖ్యమంత్రి జల శక్తి మంత్రికి వివరించి సహకారాన్ని కోరారని మంత్రి నిమ్మల చెప్పారు. మైనర్ ఇరిగేషన్ రంగానికి సంబంధించి ప్రతిపాదనల తాలూకు నిధులు కూడా ఇవ్వాలని కోరామని తెలిపారు.


**CHANGE OF NAME**

I, **DAKAMURI RAJESH, S/o. D.Srinu (Old Name)**, R/o. Plot No.2114, Near Kumar Tea Stall, New Rajarajeswaripeta, Vijayawada, NTR District-520015, A.P. India. I have changed my name as **DAKAMARTHI RAJESH, S/o. D.Srinu (New Name)**. Hereafter my name is known as **DAKAMARTHI RAJESH, S/o. D.Srinu (New Name).**

**CHANGE OF NAME**

I, **DAKAMURI KANNAMMA, W/o. D.Srinu (Old Name)**, R/o. Plot No.2114, Near Kumar Tea Stall, New Rajarajeswaripeta, Vijayawada, NTR District-520015, A.P. India. I have changed my name as **DAKAMARTHI KANNAMMA, W/o. D.Srinu (New Name)**. Hereafter my name is known as **DAKAMARTHI KANNAMMA, W/o. D.Srinu (New Name).**

**CHANGE OF NAME**

I, **KALAVAKOLLU JEEVAMANI, W/o. K.Srinu (Old Name)**, R/o. # 21-8-150/C, Main Road, Ambedkar Colony, Vijayawada, NTR District-520011, A.P. India. I have changed my name as **KADAVAKOLLU JEEVAMANI, W/o. K.Srinu (New Name)**. Hereafter my name is known as **KADAVAKOLLU JEEVAMANI, W/o. K.Srinu (New Name).**

దేవదాయ ధర్మదాయ శాఖ

**శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, బంటుమిల్లి రోడ్, గుడివాడ**

**షాపుల టెండరు కం బహిరంగ వేలం పాట ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానంనకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 13-5-2026 బుధవారం సాయంత్రం 4:00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద శ్రీ తనిఖీదారు గారు మరియు దేవదాయశాఖ, గుడివాడ వారి సమక్షంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గారిచే లీజు పాటకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం (అడుగులలో) | షాపుకు ధరావతు | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1 | 7/123 | 18X 6 | 10,000/- | ది. 1-7-2026 నుండి ది. 30-6-2029 అనగా 3 సంవత్సరములకు |

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలంపాటలో పాల్గొనుటకు దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చు పాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతోపాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6 నెలలు అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దుపరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాలపరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగవేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించవలెను.

గుడివాడ
ది. 3-5-2026

ఇట్లు
సం. కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

In the court of the Hon'ble 1st Addl Civil Judge (Junior Division) at Vijayawada
OS.1159/2020

Between :
Pula Venkata Giridhar Kumar
Rep by its GPA Holder,
P.V.S.R. Anjaneyulu
-------Plaintiff
And
Manne Kamalamma
and 19 others
-------Defendant's

**15వ ప్రతివాది:–**
Borra Vijaya Lakshmi
W/o Bhaskar Rao,
R/o Flat No. 502,
Sri Uma Maheswari Towers, (5th floor),
East Ibrahimpatnam,
Krishna District. Pin : 521456

పై నెంబరు దావాను వాది, ప్రతివాదులు 1 to 20 లపై దావా దాఖలా Schedule ఆస్తికి వాదిని owner గా Declare చేయమనీ, మరియు ఇతర పరిహారాలు కోరుచూ దాఖలు చేయగా, అందు పై దావాలో 15వ ప్రతివాదికి Summan ల నిమిత్తం ది: 14-05-2026న మీకు శ్రీ కోర్టు వారు వాయిదాగా వేసి ఉన్నారు. కావున ఆరోజు ఉదయం 10:30 ని॥లకు 15వ ప్రతివాది స్వయంగా కానీ, అడ్వకేట్ గారి ద్వారా కానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు ఉన్న తెలుపుకొనవలెను లేని యెడల దావా పరోక్షమున తీర్మానించబడును

**//BY COURT ORDER//**
వాయిదా తేదీ : 14-05-2026

ఇట్లు
**కిలారు జయరామ్**
వాది తరుపు అడ్వకేట్,
విజయవాడ

**మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
EP 98/24 OS 420/23

బిట్వీన్:
అనుమకొండ వెంకటేశ్వరరావు
----పిటీషనర్/DHR
మరియు
మైలమాల కవిత కిరణ్మయి
---- రెస్పాండెంట్/JDR

**రెస్పాండెంట్/JDR అడ్రస్:–**
మైలమాల కవిత కిరణ్మయి
W/o ప్రభాకరరావు
సీనియర్ అసిస్టెంట్, గవర్నమెంట్ హాస్పటల్, నూజివీడు.

పై నెంబర్ EP98/24 లో రెస్పాండెంట్/ JDR అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 14-05-2026న వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదా రోజున ఉదయం 10-30ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**
**వాయిదా తేది:-14-05-2026**

ఇట్లు
**వై.వి. నాగభూషణరావు**
**ఎస్. గోవర్ధనమ్మ**
**పిటీషనర్ / DHR తరుపున న్యాయవాదులు**
**మచిలీపట్నం**
**Cell: 9866635657**


## కృష్ణా స్ఫూర్తి

### "జలధార-జలహారతి"

జిల్లా : కృష్ణా
మండలం : గన్నవరం
పంచాయతీ : మాదలవారిగూడెం

పని పేరు : 'అడ్డ కందకాలు' (Staggered Trenches)

గన్నవరం బ్లాక్ పరిధిలోని జడ సుబ్బారావు పొలాల సమీపంలో ఉన్న 'ఊర గట్టు' ప్రాంతం ఒకప్పుడు వర్షాలు పడినా ప్రయోజనం లేని స్థితిలో ఉండేది. ఆ ప్రాంతం వాలుగా ఉండటం వల్ల, పడిన వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా వేగంగా కిందకు ప్రవహించేది. ఆ ప్రవాహంతో పాటు సారవంతమైన పైపొర మట్టి కూడా కొట్టుకుపోయేది.

దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటి, వర్షాకాలం ముగియగానే సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన **"జలధార-జలహారతి"** కార్యక్రమంలో భాగంగా, **మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం** ద్వారా ఇక్కడ 'అడ్డ కందకాలు' (Staggered Trenches) ఏర్పాటు చేయటం మరియు ఉపాధి హామీ శ్రామికులతో అడ్డ కందకాలు త్రవ్వించుకోవడం జరిగినది.

**"జలధార-జలహారతి"** కార్యక్రమం ద్వారా చేపట్టిన ఈ చిన్న మార్పు, కేవలం మట్టి తవ్వకంలా కనిపించే ఈ కందకాలు, నేడు భూమికి ఊపిరిని పోస్తూ, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతూ రైతులకు భరోసానిస్తున్నాయి.





| ప్రభావిత అంశం | ప్రాజెక్టుకు ముందు | ప్రాజెక్టు తర్వాత |
|---|---|---|
| నీటి నిల్వ సామర్థ్యం | వర్షపు నీరు వేగంగా వృథా అయ్యేది; నేల త్వరగా ఎండిపోయేది. | నేలలో తేమ శాతం పెరిగింది; నీరు ఎక్కువ కాలం నిల్వ ఉంటోంది. |
| నేల ఆరోగ్యం | నేల కోతకు గురయ్యేది; సారవంతమైన పైపొర మట్టి కొట్టుకుపోయేది. | మట్టి కొట్టుకుపోవడం గణనీయంగా తగ్గింది; భూమి స్థిరంగా మారింది. |
| భూగర్భ జలాలు | సమీపంలోని బోరు బావుల్లో నీటి మట్టాలు పడిపోయేవి. | స్థానిక భూగర్భ జలవనరులు (Aquifers) రీఛార్జ్ అయ్యి, చుట్టుపక్కల పొలాలకు జలకళ వచ్చింది. |
| మొక్కల పెరుగుదల | వాలు ప్రాంతాల్లో పచ్చదనం చాలా తక్కువగా ఉండేది. | స్థానిక చెట్లు, మొక్కలు బ్రతికే శాతం పెరిగి పచ్చదనం విరిసింది. |

ఊర గట్టు వద్ద చేపట్టిన ఈ అడ్డ కందకాల (Staggered Trenches) నిర్మాణం, శాస్త్రీయ భూసార మరియు జల సంరక్షణ పద్ధతుల యొక్క విశిష్టతకు ఒక నిదర్శనం. ప్రవహించే వర్షపు నీటిని నిలిపి, మళ్లించి, భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా, మాదలవారిగూడెం గ్రామ పంచాయతీ తన నివాసితులకు సుస్థిరమైన వ్యవసాయ భవిష్యత్తును అందించడంలో విజయం సాధించింది.

MGNREGS సంబంధిత అధికారి: అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ. మొబైల్ : +91 8106200733

## ఈనెల 19 న మత్స్యకారులఖాతాలో 20వేలు



**మచిలీపట్నం,మే 11 (వార్తాప్రభ) :** కానూరు పంచాయతీ లోని పెద్ద కానూరు గ్రామం లోని కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ సోమవారం పెద్ద కానూరు రామాలయం వద్ద ప్రదర్శించినా మత్స్యకార సేవలో లబ్ది దారుల జాబితాను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన గ్రామంలో 107 మంది బోటు యజమానులు ఉన్నారని వారికి సంబంధించిన మొత్తం లబ్ది దారులు 626 ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ కె వై సి చేసుకోవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఏప్రియల్ నెలలో రిజిస్ట్రేషన్ చేసిన బోటు రిజిస్ట్రేషన్ పట్టాలను అందించడం జరిగింది గతంలో మత్స్యకార సేవలో వేట నిసేద భృతి 10 వేల రూపాయలుగా ఉండేది కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మానిఫెస్టో లో చెప్పిన విధముగా 20 వేల రూపాయలుగా పెంచింది కావున లబ్ది దారుల అకౌంట్లను ఆక్టివ్ గా ఉంచుకోవాలని తెలిపారు ఈ నెల మత్స్య కార సేవలో లబ్దిదారు లకు19 వ తారీకు మత్స్య కారుల అకౌంట్ లో 20 వేల రూపాయలు జమ చేయడం జరుగుతుంది అని తెలిపారు కార్యక్రమంలో పీత రాము బొమ్మిడి పెద్ద ఏడుకొండలు మోపిదేవి కృష్ణా మూర్తి పీత వాకలయ్య బొమ్మిడి లక్ష్మణ రావు పీత ఏడుకొండలు చెక్క రామయ్య చెక్క రామారావు బలగం రవి బొమ్మిడి రమేష్ ఒడుగు శ్రీనివాస్ చెక్క కిరణ్ చెక్క శివ చెక్క శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదాన కార్యక్రమం..



**తిరువూరు,మే 11 (వార్తాప్రభ) :** తిరువూరు వాస్తవ్యులు గుర్రం వెంకటేశ్వరరావు నాగమణి దంపతుల కుమారుడు గుర్రం నవీను కావ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి అమ్మమ్మ తాతయ్య గంధం వెంకటేశ్వరరావు సుశీల దంపతులు అన్నా క్యాంటీన్లో ఒకరోజు అన్నదాన వితరణ చేశారు

## ఇళ్ల స్థలాలు మంజూరు చేయండి



**తిరువూరు,మే 11 (వార్తాప్రభ) :** తిరువూరు మండల గ్రామాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలలో ఇల్లు లేని వారికి ప్రభుత్వం నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు తో కలిసి వెళ్లి ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన ఆయా గ్రామాలలో నివాసం ఉంటున్న మహిళలు ఎమ్మార్వో మాట్లాడుతూ త్వరలోనే మీరు ఇచ్చిన అర్జీని పరిశీలించి ఇంటి స్థలాలు లేని వారికి ప్రభుత్వం నుంచి నివాస స్థలాలు వచ్చేలాగా చర్యలు తీసుకుంటానని ఎమ్మార్వో వారికి హామీ ఇచ్చారు

## 12,800 పెనాల్టీ సొమ్ము స్వర్ణ పంచాయతీ ఖాతా కు జమ



**విస్సన్నపేట,మే 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో విచ్చలవిడిగా యజమానుల నిర్వహణ లేకుండా తిరుగుతున్న ఆవులను గ్రామపంచాయతీ తమ ఆధీనంలోకి తీసుకోవడంతో యాజమాన్యం పెనాల్టీల రూపంలో 14 ఆవు దూడలకు 12,800 స్వర్ణ పంచాయతీ ఖాతాకు జమ చేయించి వాటిని యజమానులకు చెప్పినట్లు ఈవో హరికృష్ణ కుమార్ తెలియజేశారు. తొలిసారి పట్టుబడిన ఆవులకు జరిమానా తో పాటు నెంబర్ వేస్తామని యజమానులు వారి పద్ధతి మార్చకుండా గ్రామాలలోకి వదిలివేస్తే రెండవ సారి డబల్ పెనాల్టీ వేయడం జరుగుతుందన్నారు.



నూతనంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైన నటుడు, సినీ నిర్మాత, దర్శకులు సేవాతత్పరులు, అఖిల భారత యాదవ మహాసభ ముఖ్య నాయకులు ఆవుల వీర శేఖర్ యాదవ్ ను అఖిల భారత యాదవ మహాసభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరపున సత్కరించిన రాష్ట్ర అధ్యక్షులు చింకా నారాయణరావు యాదవ్, జనరల్ సెక్రటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర యూత్ అధ్యక్షులు ఆలా అనంతరామయ్య యాదవ్ తదితరులు...

–విజయవాడ,మే 11 (వార్తాప్రభ) :

# వినూత్న బోధనతో సత్ఫలితాలు సాధిస్తున్న 'శ్రీ అగస్త్య'

### –సామర్లకోటలో శ్రీ అగస్త్య క్యాంపస్ ప్రారంభం





**కాకినాడ,మే 11 (వార్తాప్రభ) :** వినూత్న బోధనతో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటూ సత్ఫలితాలు సాధిస్తున్న 'శ్రీ అగస్త్య' విద్యాసంస్థల క్యాంపస్ ను సామర్లకోటలో ప్రారంభించడం ముదావహమని డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి, రిటైర్డు డిఎంఇ డాక్టర్ ఐవి. రావు తెలిపారు. సామర్లకోటలో ఏర్పాటు చేస్తున్న 'శ్రీ అగస్త్య' విద్యాసంస్థల క్యాంపస్ ప్రారంభోత్సవానికి డాక్టర్ ఐవి.రావు, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజా సూరిబాబురాజు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తనయుడు,పెద్దాపురం నియోజకవర్గ పార్టీ కో–ఆర్డినేటర్ నిమ్మకాయల రంగనాథ్ లు అతిథులుగా హాజరు కాగా విద్యాసంస్థల చైర్మన్,కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) కార్యక్రమానికి అధ్యక్షత వహించి అతిథులకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా డాక్టర్ ఐవి. రావు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో కాన్సెప్ట్ ఓరియంటెడ్ (సీఓ) విధానాన్ని అవలంభించి వినూత్న బోధనను అందిస్తున్న 'శ్రీ అగస్త్య' ఉత్తమ ఫలితాలు సాధిస్తుందన్నారు. అటు జెఇఇలోనూ, ఇటు మెడికల్ నూ విద్యార్థులకు ఉత్తమ శిక్షణనిస్తూ ఐఐటి, ఎంబిబిఎస్ సీట్లు సాధిస్తుండడం అభినందనీయమన్నారు.రాజా సూరిబాబురాజు మాట్లాడుతూ 'శ్రీ అగస్త్య' విద్యాసంస్థలను ప్రారంభించిన అనతికాలంలోనే తల్లిదండ్రులు, విద్యార్థుల మన్ననలను అందుకుంటున్న శ్రీ అగస్త్య పెద్దాపురం నియోజకవర్గంలో క్యాంపస్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ విద్యా సంవత్సరం నుండి తరగతులను ప్రారంభిస్తుండడంతో పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాలకు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని తమ పిల్లల ఉన్నత భవిష్యత్తుకు 'శ్రీ అగస్త్య' ద్వారా బాటలు వేసుకోవాలన్నారు. నిమ్మకాయల రంగనాగ్ మాట్లాడుతూ పెద్దాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని తల్లిదండ్రులు తమ పిల్లలకు మెరుగైన విద్యనందించేందుకు కాకినాడ, రాజమండ్రి వంటి సుదూర ప్రాంతాలకు పంపించాల్సి వచ్చేదన్నారు. జెఇఇ, నీట్ లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్న శ్రీ అగస్త్య విద్యాసంస్థలు సామర్లకోటలో క్యాంపస్ ను ఏర్పాటు చేయడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఉత్తమ విద్యనందించేలా ప్రోత్సహించాలన్నారు. విద్యా సంస్థల చైర్మన్ , కరస్పాండెంట్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో వైద్య రంగానికి, సాంకేతిక రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ రెండు రంగాలలో నిష్ణాతులుగా మారాలంటే కేవలం ఒక విద్యతో మాత్రమే సాధ్యమన్నారు. ఈ ప్రాంతానికి చెందిన అధిక శాతం ప్రజలు ఎక్కువగా వ్యవసాయ ఆధారిత పనులపైనే జీవనం సాగిస్తుండడంతో వీరి పిల్లలకు ఉత్తమ విద్యను మరింత చేరువ చేసేందుకుగాను సామర్లకోటలో క్యాంపస్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అగస్త్య విద్యాసంస్థల డైరెక్టర్ డి. శ్రీపల్లవి, కో–ఆర్డినేటర్ అల్లుమల్లు ఏలియా, జోనల్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్స్, బోధన, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా జరిగిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు





**కాకినాడ/సామర్లకోట,మే 11 (వార్తాప్రభ) :** లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రాంగణంలో "కిండర్ వండర్ కిడ్స్ సమ్మర్ క్యాంపు" ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్. సుగుణా రెడ్డి పాల్గొన్నారు. లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్ సుగుణా రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని దేవుని శ్లోకంతో లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ డా. ఎన్.సుగుణా రెడ్డి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో నేర్చుకున్న వివిధ అంశాలను ప్రతీ ఒక్కరూ జీవితంలో సద్వినియోగ పరుచుకోవాలని, తార్కికశక్తిని, దేహధారుడ్యాన్ని, ఆధ్యాత్మిక శక్తిని, సృజనాత్మకత నైపుణ్యం మొదలైన విభాగాలలో వారి అభిరుచులను పెంపొందించుకోవడానికి ఈ "సమ్మర్ క్యాంప్" ఎంతగానో ఉపయోగ పడుతుందని, విద్యార్థులకు సంగీతం, కుకింగ్, శ్లోకాలు, స్విమ్మింగ్, రైఫిల్ షూటింగ్, నృత్యం, కోడింగ్, అబాకస్, వేదగణితం,చిత్రలేఖనం, స్టోరీ టెల్లింగ్, గుర్రపు స్వారీ మొదలైన విభాగాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సమక్షంలో సరియైన శిక్షణ ఇవ్వబడిందని, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి, వారికి మానసిక ఉత్సాహాన్ని కలిగించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆమె తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ వందనా బోహ్రా మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు ప్రారంభం నుండీ ఎంతో ఉత్సాహంగా జరిగిందని,విద్యార్థినీ విద్యార్థులు అన్ని విభాగాలను ఎంతో క్రమశిక్షణతో నేర్చుకున్నారని, విద్యార్థినీ విద్యార్థులకు సకాలంలో అవసరమైన పౌష్టిక ఆహారం అందించబడిందని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినీ విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి,తమ భవిష్యత్తుకు చక్కటి దిశా నిర్ధేశం ఏర్పాటు చేసుకోవడానికి ఇటువంటి సమ్మర్ క్యాంపులు చాలా ఉపయోగపడతాయని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పలు గీతాలను,శ్లోకాలు ఆలపించి,వివిధ రకాల నృత్య ప్రదర్శనలు, స్కిట్స్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ క్యాంపులో భాగంగా విద్యార్థులు తయారు చేసిన కళాఖండాలు, రూపొందించిన చిత్రాలు చూపరులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి మరియు విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను చూసి ప్రతీ ఒక్కరూ ఎంతగానో ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో విద్యార్థినీ విద్యార్థులు "స్త్రీ సాధికారత" శీర్షికతో ఇచ్చిన నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.విద్యార్థుల మాతృమూర్తులకు లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం మాతృదినోత్సవ వేడుకలను నిర్వహించారు. అందులో భాగంగా మహిళా ఉపాధ్యాయులు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను ఆకర్షించినది. పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటను ఏర్పాటు చేస్తున్న లక్ష్య ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యానికి పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతన్నల కలల సహకారం కూటమి ప్రభుత్వానికే సాధ్యం

### ● ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ కోర్స్ చైర్మన్ శావల దేవదత్



**విసన్నపేట,మే 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కలగర గ్రామంలో 973 ఎకరాల విస్తీర్ణం ఉన్నదని ఇప్పటివరకు 4 53 మెట్రిక్ టన్నులు ప్రభుత్వపరంగా కొనుగోలు చేయటం వారి ఖాతాలకు 24 గంటలలో సంబంధిత సొమ్ము జమ కావటం జరిగిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్ సర్టిఫికేషన్ కోర్స్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ కలగల గ్రామంలో రైతు సేవా కార్యాలయం వద్ద మీడియా సమావేశం తెలియజేశారు. ఇంకా 880 మెట్రిక్ టన్నులు కోసి పనలపై ఉన్నదని 140 మెట్రిక్ టన్నులు బస్తాలుగా నిల్వలో ఉన్నాయని ఆయన చెప్పారు. రైతే రాజు నేనే నమ్మిన పార్టీ కూటమి పార్టీలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు కుటుంబాలకు ఆనందం అందించే లక్ష్యంగా కల గర గ్రామానికి ప్రతిరోజు 5 లారీలు పంపుతామని సంబంధిత రైతులకు గన్ని బ్యాగులు అందిస్తామని లోడు చేసిన 24 గంటలలో రైతన్నల ఖాతాలకు సంబంధిత సొమ్ము జమవుతుందని ఆయన చెప్పారు. రైతు పండించిన పంటలో ఆఖరి వరి ధాన్యపు గింజను సైతం వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదన్నారు. ఈ సమావేశానికి ముందు ఏవో రాజ్యలక్ష్మి వద్ద సమగ్ర సమాచారాన్ని దేవదత్ అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే ), మండల టిడిపి అధ్యక్షులు రాయల సుబ్బారావు,ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు( బుడ్డయ్య ) ఏ కొండూరు మండలం సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, కలగర గ్రామ టిడిపి అధ్యక్షులు వల్లభనేని వెంకటేశ్వరరావు, గరిమెళ్ళ భాస్కరరావు, సహకార సంఘ అధ్యక్షులు అన్నబాబు, చెరువు కమిటీ అధ్యక్షులు చెన్నారావు సీనియర్ రైతు రాంబాబు, తుమ్మలపల్లి అనిల్, కిలారి అప్పారావు, సాంబశివరావు తదితర రైతులు పాల్గొన్నారు.

# కాకులపాడు లో 13 న బీరయ్య స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### ● రాష్ట్ర బి సి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మ రాక





**హనుమాన్ జంక్షన్,మే 11 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కాకులపాడు గ్రామంలో ఈ నెల 13 వ తేదీ ఉదయం 9–29 గంటలకు కుల దైవం శ్రీ కామ్రావతి సామెత బీరయ్య స్వామి ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీప్రెసిడెంట్ ఎనికేపల్లి శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ పడకల రాజశేఖర్ తెలిపారు. బీరయ్య స్వామి దేవాలయంలో శ్రీ విఘ్నేశ్వరుడు, అక్కమాంబ,శ్రీ కామ్రావతి సమేత బీరేశ్వరస్వామి, ఆంజనేయస్వామి, బయ్యన్న పోతురాజు స్వామి వార్ల విగ్రహాలను కూడా ప్రతిష్ఠ చేయనున్నట్లు వారు తెలిపారు.11 వ తేదీ సోమవారం నుంచి 13 వ తేదీ బుధవారం వరకు బ్రహ్మశ్రీ పాలవర్తి ప్రేంచంద్ శర్మ ఆధ్వర్యంలో ఆముదాలపల్లి గ్రామ వాస్తవ్యులు శైవాగమ వాచస్పతి బ్రహ్మశ్రీ సోమరాజుపల్లి ఈశ్వర్ నాగ కుమార శర్మ ఆధ్వర్యంలో వైభవంగా ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.11 వ తేదీ గోపూజ,యాగశాల ప్రవేశం,విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం అలాగే సాయంత్రం మూల మంత్ర హోమములు,నీరాజన మంత్ర పుష్పాలు, ధ్వజారోహణ కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని తెలిపారు.12 వ తేదీ విఘ్నేశ్వర పూజ, వాస్తు పూజ, క్షీరాధివాసం,వాస్తు హోమములు జరుగుతాయి.13 వ తేదీ ఉదయం వేదస్వస్తి, విఘ్నేశ్వర పూజ,9–29 గంటలకు యంత్రస్థాపన మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం గోదృష్టి, ప్రధాన దర్శనం అనంతరం శాంతి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బి సి సంక్షేమ శాఖ మంత్రి సంజీవరెడ్డి సవితమ్మ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుమ, కురుబ సంఘం గౌరవాధ్యక్షులు విజయ్, విద్యాసంస్థల చైర్మన్ తట్టి అర్జునరావు,అమరావతి కెమికల్స్,ఫెర్టిలైజర్ ఎండి అరిగే సత్యన్నారాయణ , కురుమ సంఘం అధ్యక్షుడు,కృష్ణాజిల్లా మల్లయ్య స్వీట్స్ అధినేత గౌర వెంకటేశ్వరరావు తదితర ప్రముఖులు హాజరౌతారని తెలిపారు. 13 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు అఖండ అన్న సమారాధన పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఎనికేపల్లి శ్రీనివాసరావు, పడకల రాజశేఖర్ తెలిపారు.

## దివ్యాంగ విద్యార్థులకు సదుపాయాలు పై అవగాహన




**పెడన,మే 11 (వార్తాప్రభ) :** ప్రత్యేక అవసరాలు గల పిల్లలను పాఠశాలల్లో నమోదు చేసే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. (ఎన్రోల్మెంట్ డ్రైవ్–2026) భాగంగా స్థానిక 10 వ వార్డులో దివ్యాంగ విద్యార్థిల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు పథకాల గురించి అవగాహన అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఎస్కార్ట్ అలవన్సీ తోపాటు ట్రావెలింగ్ అలెవెన్స్ కూడా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష కృష్ణ జిల్లా అసిస్టెంట్ ఏయమ్ ఓ (ఉర్దూ) జి సీతామహాలక్ష్మి పెడన ఎం ఈ వో 2 వై వి హరనాథ్ ఐ ఈ ఆర్ పి అబ్దుల్ హామీద్ సిఆర్ఎంటీ ఎండీ హామీదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అధిష్టానమే సుప్రీమ్

### ● ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు




**విస్సన్నపేట,మే 11 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు అయినా పార్టీ అధిష్టానం చెప్పినట్లు వినవలసిందే అని వినకపోతే చర్యలు తీసుకోవాలని సీనియర్ టిడిపి నాయకులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు (బుడ్డయ్య) ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో లేకపోతే ఎమ్మెల్యే పైన అయినా చర్య తీసుకోవాలిసిందేనని పార్టీనే సుప్రీమ్ అని అలా తీసుకోకపోతే ఆమరణ నిరాహార దీక్ష కైనా సిద్ధమే అని అన్నారు .

## ఆయుష్ వైద్య శిబిరం



**కాకినాడ,మే 11 (వార్తాప్రభ) :** స్థానిక కాకినాడ కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద సోమవారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద శిబిరం నిర్వహించారు. ఆయుష్ కమిషనర్ రోణంకి గోపాలకృష్ణ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజలకు అందుబాటులో ఆయుష్ వైద్య సేవలు అందించడమే కార్యక్రమ లక్ష్యం అన్నారు. జిల్లాలో ఆయుష్ వైద్య సేవలు అందించే ఆసుపత్రుల వివరాలను ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ శిబిరంలో డాక్టర్ నీరజ తదితరులు వైద్య సేవలందించారు.

## జగపతినగరంలో తెదేపా మజ్జిగ చలివేంద్రం




**కిర్లంపూడి,మే 11 (వార్తాప్రభ) :** మండలంలోని జగపతినగరంలో జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ సభ్యుడు, జిల్లా టీడీపీ కార్య నిర్వహణ కార్యదర్శి చదరం చంటిబాబు ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో దారిన వెళ్లే ప్రయాణికులు, స్థానిక ప్రజలకు చల్లని మజ్జిగ అందించి ఉపశమనం కల్పించారు. గ్రామంలో ఉదయం నుంచే ప్రారంభమైన ఈ సేవా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని మజ్జిగ స్వీకరించారు. వేసవి కాలంలో ఇలాంటి చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుడాల రాంబాబు, కాళ్ళ వెంకటేష్, ఆళ్ళ నానాజీ, పెంటకోట శివ, దాడి బాబి, మళ్ళ రమేష్, సాయి తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరీ, కేంద్ర రోడ్డు రవాణా & జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి ఉమా శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారులు, గుడివాడ కంకిపాడు గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్, బందరు పోర్ట్ కనెక్టివిటీ రోడ్లు, బైపాస్ రోడ్లు, గుడివాడ పట్టణ కనెక్టివిటీ తదితర కీలక అభివృద్ధి అంశాలను ప్రస్తావించి, వాటి పురోగతిపై చర్చించారు. అలాగే మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

–గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :

# 34వ డివిజన్‌లో జనగణన జోరు!!

*అభివృద్ధికి సెన్సెస్ హౌస్‌లిస్టింగ్ బాట*
*గణాంకాలే భవిష్యత్తుకు పునాది*
*34వ డివిజన్ కార్పొరేటర్ స్వప్న ప్రియ*



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నగర పాలక సంస్థ 34వ డివిజన్ కృష్ణానగర్ లో నిర్వహించిన జనగణన హౌస్‌లిస్టింగ్ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వప్న ప్రియ స్వయంగా పాల్గొని పర్యవేక్షకులు, ఎన్యూమరేటర్లతో కలిసి ఇంటింటికీ తిరిగి గృహాల వివరాలు నమోదు చేశారు. ప్రజల సమస్యలు, అవసరాలు తెలుసుకుంటూ ప్రతి కుటుంబంతో మమేకమయ్యారు. సమాజ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని ఆమె తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలకు ఈ వివరాలు కీలకమవుతాయని తెలిపారు. అధికారులు, సిబ్బంది సమిష్టిగా పనిచేయడంతో కార్యక్రమం సజావుగా కొనసాగింది. స్థానిక ప్రజలు కూడా స్వచ్ఛందంగా సహకరించి సమాచారం అందించారు. కార్పొరేటర్ ప్రత్యక్షంగా పాల్గొనడం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రతి ఇంటి సమాచారం ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడుతుందని అధికారులు తెలిపారు. గణాంకాల ఆధారంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించవచ్చని తెలిపారు. సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది. హౌస్‌లిస్టింగ్ విజయవంతంగా నిర్వహించడంపై అధికారులు, ప్రజాప్రతినిధులను స్థానికులు అభినందించారు.

# అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి...

**మేడ్చల్ కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించిన సిపిఐ పార్టీ నాయకులు.**



**జవహర్ నగర్, మే11:(వార్తా ప్రభ)** కాప్రా మండలం లోని జవహర్ నగర్ లో అర్హులైన పేద కుటుంబాలన్నింటికీ తక్షణమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించాలని కోరుతూ సిపిఐ, పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ నేతృత్వంలో నాయకులు కలెక్టర్‌ను కలిసి విన్నవించారు.గత ప్రభుత్వ వైఫల్యంపై విమర్శలుఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం వేలాది మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారని, అయితే వారికి ఇళ్లు కేటాయించకుండా కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నా పేదల సొంతింటి కల నెరవేరలేదని ఆయన విమర్శించారు.

**కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నపం** ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అవస్థలను దృష్టిలో ఉంచుకుని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిశీలించాలని కోరారు. అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో పలువురు సిపిఐ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు: దర్శనం యాదగిరి కాప్రా మండల కార్యదర్శి, బి. స్వరూప నాయక్ సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి, అంబాల ఎల్లయ్య (ఏఐటీయూసీ మండల అధ్యక్షులు, కొండా సత్యం సాగర్ గిరి ప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి, బి. నాని సురేష్ శాఖ సహాయ కార్యదర్శి, గిరి ప్రసాద్ నగర్ ఇతర కార్యకర్తలు.పేదలకు న్యాయం జరిగే వరకు సిపిఐ పోరాటం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# చెఱువులను కబ్జాల నుంచి కాపాడి ప్రజలకు అందుబాటులో ఉంచుతాం

**శాసనసభ్యులు అరికపూడి గాంధీ.**



**శేరిలింగంపల్లి,మే 11 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ మక్త మహబూబ్‌పేట్ విలేజ్‌లోని పెద్దకుడి చెరువు సుందరీకరణ,సంరక్షణ అభివృద్ధి పనులను పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.చెరువులో మురుగు నీరు కలవకుండా చేపడుతున్న యూజీడీ మళ్లింపు పైప్‌లైన్ నిర్మాణ పనులను మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,ఇరిగేషన్ అధికారులు, సిఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ చెరువు అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.చెరువు చుట్టూ ఫెన్సింగ్,వాకింగ్ ట్రాక్, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం వంటి పనులు చేపడుతున్నామని తెలిపారు.స్థానిక కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.చెరువు శుభ్రపరిచే పనులతో పాటు తామర పువ్వుల పెంపకం ద్వారా ఆహ్లాదకర వాతావరణం కల్పిస్తామని గాంధీ పేర్కొన్నారు. చెరువులను కబ్జాల నుంచి రక్షించి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు రాజశేఖర్, గులాం, సిఎంసీ అధికారులు ప్రశాంత్, జగదీష్,సీ ఎస్ ఆర్ ప్రతినిధి చైతన్య,నాయకులు మారబోయిన రాజు యాదవ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళిత యువకుడి హత్య ఛేదన!!

● ముగ్గురు నిందితుల అరెస్ట్ ● కార్, ఫోన్స్ స్వాధీనం ● ఏసీపీ రమేష్ వివరాలు వెల్లడింపు




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గోదావరిఖని-2 టౌన్ పోలీసులు దళిత యువకుడు జూల వంశీ హత్య కేసును వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. ఏసీపీ ఎం.రమేష్, ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు వివరాల ప్రకారం, ఫిర్యాదుదారు జూల శంకరమ్మ తన కుమారుడు కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు కాగా, దర్యాప్తులో సీడీఆర్, మొబైల్ కాల్ వివరాల ఆధారంగా అలేఖ్య, నీలం నవీన్, బుర్ర భాస్కర్‌లపై అనుమానం వ్యక్తమైంది. విచారణలో ముగ్గురు వంశీని హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. వంశీ, అలేఖ్య పదో తరగతి సమయంలో ప్రేమించుకోవడం, తరువాత అలేఖ్య నవీన్‌ను వివాహం చేసుకోవడం, కానీ వంశీ తరచూ ఫోన్ కాల్స్, సందేశాలతో వేధించడం, ఫ్లాట్‌కు వెళ్లి గొడవలు చేయడం వంటి కారణాలతో ముగ్గురు కుట్ర పన్నారు. పథకం ప్రకారం వంశీని హైదరాబాద్‌కు రప్పించి, భాస్కర్ ఫ్లాట్‌లో మద్యం తాగించి గొడవకు దిగారు. ముందుగానే సిద్ధం చేసిన కత్తితో వంశీ ఛాతి, మెడపై పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం రక్తపు ఆనవాళ్లను శుభ్రం చేసి, మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లు, మ్యాట్‌లో చుట్టి టాటా జెస్ట్ కారులో మంథని మండలం గాడుదులగండి ప్రాంతానికి తీసుకెళ్లి లోయలో పడవేశారు. పోలీసులు నిందితుల వద్ద నుండి టాటా జెస్ట్ కారు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

# భక్తి భావంతో 41రోజులు నిత్యాన్నదానం!!

● కోదండ రామాలయంలో నిర్విఘ్నంగా సేవా వైభవం ● హనుమాన్ దీక్షాపరులకు అండగా భక్తులు ● సేవా తపనలో గోవర్ధనగిరి శశిధరాచార్యులు ● అన్నదానం ద్వారా సనాతన సంప్రదాయాల పరిరక్షణ ● భక్తి, సేవ, దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనం





**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతోంది. హనుమాన్ దీక్షలు స్వీకరించిన భక్తులకు 41 రోజుల పాటు నిర్వహిస్తున్న నిత్యాన్నదానం కార్యక్రమం భక్తి, సేవ, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి రోజు వందలాది మంది దీక్షాపరులు ఆలయానికి చేరుకుని శ్రీరాముని దర్శించుకుని, అనంతరం ప్రేమతో వడ్డించే అన్నప్రసాదాన్ని స్వీకరిస్తూ ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందుతున్నారు. ఈ మహత్తర కార్యక్రమం భక్తులు, దాతల సహకారంతో వైభవంగా కొనసాగుతుండగా, గోదావరిఖనిలో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. "అన్నదానం మహాదానం" అనే వాక్యానికి అర్థం చాటేలా నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందిస్తూ భక్తి చాటుతున్నారు.ఈ నిత్యాన్నదాన కార్యక్రమానికి కర్త, కర్మ, క్రియగా వ్యవహరిస్తున్న పండితులు శ్రీశ్రీశ్రీ గోవర్ధనగిరి శశిధరాచార్యులు సేవలను హనుమాన్ దీక్షాపరులు ప్రత్యేకంగా కొనియాడుతున్నారు. భక్తుల కష్టసుఖాలను తనవిగా భావిస్తూ, ప్రతి రోజు అన్నదానం సక్రమంగా జరిగేలా శ్రద్ధ తీసుకుంటున్న ఆయన సేవా భావం అందరినీ ఆకట్టుకుంటోంది. ఆలయ ప్రాంగణంలో భక్తుల "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలు మారుమోగుతుండగా, భక్తి పరవశంలో అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న దృశ్యాలు ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలిస్తున్నాయి. సమాజంలో సేవా భావం, సనాతన సంప్రదాయాలు ఇంకా సజీవంగానే ఉన్నాయని ఈ కార్యక్రమం మరోసారి చాటి చెబుతోందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**గోవర్ధనగిరి శశిధరాచార్యులు (పండితులు)** "సనాతన ధర్మం అనేది కేవలం ఒక మతం కాదు... అది మన భారతీయ సంస్కృతికి ప్రాణం.



ప్రేమ, సేవ, దానం, ధర్మం, పెద్దల పట్ల గౌరవం, భగవంతునిపై భక్తి --- ఇవన్నీ సనాతన ధర్మం మనకు నేర్పించిన గొప్ప విలువలు. నేటి యువత కూడా ఈ ధర్మ మార్గంలో నడవాలని, ఆలయాలు కేవలం పూజలకు మాత్రమే కాకుండా సమాజానికి సేవ చేసే కేంద్రాలుగా మారాలని మనం కోరుకోవాలి. హనుమాన్ దీక్షలు, నిత్యాన్నదానాలు వంటి కార్యక్రమాలు మన సంస్కృతిని తరతరాలకు తీసుకెళ్తున్నాయి. 'అన్నదానం మహాదానం' అని మన ఋషులు చెప్పిన మాటలను ఆచరణలో చూపిస్తున్న ప్రతి భక్తుడు నిజమైన ధర్మ సేవకుడు. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి హిందువు బాధ్యత. భక్తి ఉన్న చోటే శాంతి ఉంటుంది... ధర్మం ఉన్న చోటే దైవం ఉంటుంది."

# కళాశాలలో విద్యా వారోత్సవాలు ప్రారంభం!!

● విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకర్షణ ● ఏడు రోజుల యాక్షన్ ప్లాన్ ● జ్యోతి ప్రజ్వలనతో శుభారంభం ● ప్రిన్సిపాల్ జై కిషన్ ఓర్సూ ప్రసంగం



**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలు మే 11 నుండి 17 వరకు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్య సామాజిక బాధ్యతను పెంపొందించడమే లక్ష్యంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రారంభ సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి, తెలంగాణ గీతంతో శుభారంభం జరిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓర్సూ అధ్యక్షత వహిస్తూ విద్యా సంస్థ, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు రూపొందించిన ఈ కార్యక్రమం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఏడు రోజుల యాక్షన్ ప్లాన్‌లో అకడమిక్ అండ్ వెల్నెస్ యాక్టివిటీస్, విలేజ్ లెవెల్ అకడమిక్ కాంక్లేవ్, పేరెంట్ టీచర్ మీటింగ్, మన గ్రంథాలయ జ్ఞానోత్సవం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై అవగాహన కార్యక్రమం, ముగింపు సమావేశం, బహుమతుల ప్రదానోత్సవం వంటి విభిన్న అంశాలు ఉంటాయని వివరించారు. విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యా వారోత్సవాలు సమాజంలో విద్య ప్రాధాన్యతను మరింతగా చాటిచెప్పే వేదికగా నిలుస్తున్నాయి అని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వైశాలి, నవ్య, రోహిత్ బృందాలు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ వేడుకలో వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివరావు, అధ్యాపకులు సుబ్బారావు, సవిత, శంకరయ్య, ఎం. నరేష్, రామకృష్ణ, వి. నరేష్, సతీష్, ఉషారాణి, సుమలత, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# రౌడీ షీటర్లకు పీడీ యాక్ట్ హెచ్చరిక!!

● నేరప్రవర్తనకు కౌన్సిలింగ్, యూరిన్ టెస్ట్ ● చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే జైలు జీవితం తప్పదు ● సత్ప్రవర్తనతో ఉన్నవారి రౌడీ షీట్లు తొలగింపు ప్రయత్నం ● గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్




**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తూ, వారి ప్రవర్తనలో మార్పు రాకపోతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ సమావేశంలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడవడిక కలిగిన వారిని పిలిపించి, వారి జీవన విధానం, ఉద్యోగ పరిస్థితులు, రోజువారీ పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఇకపై చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



రాత్రివేళలు రోడ్లపై తిరగకుండా నేరుగా ఇంటికి వెళ్లాలని సూచించారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదు అందితే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పది సంవత్సరాలుగా ఎలాంటి నేరాల్లో పాల్గొనని వారిని గుర్తించి రౌడీ షీట్లను తొలగించే ప్రయత్నం చేస్తామని తెలిపారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ రవి వర్మ మాట్లాడుతూ, కోప నియంత్రణ, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం, కుటుంబంతో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా ప్రశాంత జీవనం గడపాలని సూచించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రౌడీ షీటర్లకు యూరిన్ టెస్ట్ ద్వారా నార్కోటిక్ పరీక్షలు నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం నిర్ధారణ అయిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. అదేవిధంగా మత్తు పదార్థాల బారిన పడిన వారిని ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించి, అవసరమైతే డీ-అడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రావు, డాక్టర్ రవి వర్మ, సబ్‌డివిజన్ ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి- కొలన్ హన్మంత్ రెడ్డి

**లబ్ధిదారులకు రూ. 4.01 లక్షల విలువైన చెక్కుల పంపిణీ**




**బాచుపల్లి, మే 11, (వార్తాప్రభ)** : అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ పరిధిలోని పలువురు లబ్ధిదారులకు ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు.

**మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో..**నియోజకవర్గంలోని పలువురు బాధితులు శస్త్రచికిత్స ఖర్చుల కోసం ఆర్థిక సాయం కోరుతూ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో నిధులు మంజూరు చేయించి, బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

**లబ్ధిదారుల వివరాలు:**మొత్తం 9 మంది లబ్ధిదారులకు ఈరోజు చెక్కులు అందజేశారు:

ఫాతీమాలి (జగద్గిరిగుట్ట) – రూ. 60,000/–
ముంతాజ్ బేగమ్‌లి (సుభాష్ నగర్) – రూ. 60,000/–
గైక్వార్డ్ రాజులి (దుండిగల్) – రూ. 54,000/–
కమ్మరి బ్రహ్మయ్యలి (కుత్బుల్లాపూర్) – రూ. 50,000/–
హిమ బిందు సురకాంతిలి (దూలపల్లి) – రూ. 42,000/–
నేమూరి శ్రీనివాస్ గౌడ్‌లి (గాజులరామారం) – రూ. 37,500/–
రఫియా బేగమ్‌లి (రోడమేస్త్రీ నగర్) – రూ. 35,000/–
పెరుమల్ల రవిలి (గాజులరామారం) – రూ. 35,000/–
మొహమ్మద్ రుక్‌ఉద్దిన్‌లి (గాజులరామారం) – రూ. 27,500/–

**సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం** ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారు ఈ సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు సేవా సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

**-లయన్ ప్రతాప్ రెడ్డి పిలుపు**




**శేరిలింగంపల్లి,మే 11 (వార్తాప్రభ)** భవాని బైక్ పాయింట్ లయన్ హనుమంతరావు ఆధ్వర్యంలో మియాపూర్ లోని ప్రశాంత్ నగర్ లో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రాణహిత లయన్ ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నీళ్లు,మజ్జిగను పంపిణీ చేశారు. వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు దాతలు,స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు.అలిగెరి లయన్ హనుమంతరావు ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో లయన్ మహేందర్ ముదిరాజ్,లయన్ రాజు,లయన్ శ్రీనివాస్ గౌడ్,లయన్ శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత రాజు ముదిరాజు ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి బయలుదేరిన మహిళా కార్యకర్తలు.

**దమ్మాయిగూడ, మే మే11:(వార్తా ప్రభ)**మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోల్ల లక్ష్మి ఆధ్వర్యంలో మేడ్చల్ మహిళా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కూకట్పల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, మరియు బ్లాక్ జనరల్ సెక్రటరీ ముంతాజ్ మరియు బి బ్లాక్ సెక్రటరీ ఆరంధతి మరియు కిసరా వైస్ ప్రెసిడెంట్ బాలమణి, మరియు దమ్మాయిగూడ వైస్ ప్రెసిడెంట్ సులోచన, మరియు సైదా, రేష్మ, విజయ, కవిత, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎడిటోరియల్

## అలుపెరుగని మోడీ.. నేటి నేతలకు స్ఫూర్తి!

: 75 ఏళ్ల వయసు.. దేశ ప్రధానిగా అనేక బాధ్యతలు.. పైగా రాజకీయ వ్యూహాల్లో అవిశ్రాంత శ్రమ. నిన్న మొన్నటి వరకు నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం ఎన్నికల హడావుడి. దీంతో సహజంగానే ఏ నాయకుడు అయినా.. అంతో ఇంతో రెస్టు తీసుకునే ప్రయత్నం చేస్తారు. కానీ, ప్రధాని మోడీ విషయంలో –రెస్ట్– అన్న పదం ఆదివారం ఎక్కడా కనిపించలేదు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఆయన రాష్ట్రాల పర్యటన రాత్రి 12 గంటల వరకు నిరాఘాటంగా సాగిందంటే ఆశ్చర్యం వేస్తుంది. కేవలం ఒకటి రెండు సమావేశాలకు హాజరు కావడానికే అలసిపోయేనేతలకు ప్రధాని మోడీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

! రాజకీయాలను పక్కన పెడితే.. మోడీ ఆది నుంచి కూడా అలుపెరుగని నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. తన మాతృమూర్తి మృతి చెందిన రోజు కూడా ఆయన అంత్యక్రియలకు హాజరైన రెండు గంటల్లోనే ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో అప్పట్లో ఆయనను బీజేపీ నాయకులు –కర్మయోగి– అని పిలిచారు. తాజాగా ఆదివారం మోడీ పర్యటనలు.. ఆయన అలుపెరుగని ఉత్సాహం చూస్తే.. ఎవరికైనా ఆశ్చర్యం వేయకమానదు. ఉదయం 7 గంటలకు ఢిల్లీలో ప్రారంభమైన మోడీ పర్యటన 9 గంటలకు బెంగళూరుకు చేరుకుంది. ఇక్కడ రోడ్ షో నిర్వహించారు. బీజేపీ నాయకులు నిర్వహించిన అభినందన సభలో పాల్గొన్నారు. 40 నిమిషాలపాటు ప్రసంగం దంచి కొట్టారు. అనంతరం 11 గంటల సమయంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ 45వ వార్షికోత్సవంలో పాల్గొన్నారు.ఇక్కడ కూడా పలు అభివృద్ధి కార్యక్ర మాలకు శ్రీకారం చుట్టి 42 నిమిషాల పాటు ప్రసంగించారు. ఈ కార్యక్రమం అయి అవడంతోనే హైదరాబాద్‌లో వాలిపోయారు. ఇక్కడ కూడా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దాదాపు 35 నిమిషాల పాటు ప్రసంగించారు. అనంతరం.. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించారు. ఆ తర్వాత 6 గంటల సమయంలో సికింద్రాబాద్‌లో రోడ్‌లో షో నిర్వహించారు. ఆ వెంటనే భారీ బహిరంగ సభలో మరో 40 నిమిషాల పాటు ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ముగించిన తర్వాత.. నేరుగా ఢిల్లీ వెళ్లి రెస్టు తీసుకున్నారని అనుకుంటే తప్పులో కాలేసినట్టే. హైదరాబాద్ నుంచి నేరుగా రాత్రి 10గంటల సమయంలో ప్రధాని తన సొంత రాష్ట్రం గుజరాత్‌కు చేరుకున్నారు. ఇక్కడి జాంనగర్ లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం.. నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ముగిసే సరికి అర్ధరాత్రి 12 గంటలైంది. అప్పటికి కానీ.. మోడీ విశ్రాంతికి ఉపక్రమించలేదు. ఇక్కడ చిత్రం ఏంటంటే.. ఆయన పాల్గొన్న కార్యక్రమాల్లో దాదాపు అన్నీ నిలబడి ఉండాల్సినవే. 4 సభల్లోనూ(బెంగళూరులో 2, హైదరాబాద్, సికింద్రాబాద్‌లో 2) ప్రధాని నిలబడే ప్రసంగించారు. అయినా.. ఎక్కడా ఆయనలో అలుపు అన్నమాటే వినిపించలేదు. మొహంలోనూ కనిపించలేదు. మరి నేటి నేతలు.. మోడీ రాజకీయాలను పక్కన పెట్టి ఆయన పనితీరును నేర్చుకునే ప్రయత్నం చేస్తారో లేదో చూడాలి. ప్రస్తుతం మోడీ వయసు 75 ఏళ్లు కావడం గమనార్హం.

## నాన్ కేడర్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన అడిషనల్ డి.సి.పి. కుంభా కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏ.ఆర్ అడిషనల్ ఎస్.పి.లకు నాన్ కేడర్ ఎస్.పి.లుగా పదోన్నతి కల్పించడం జరిగింది. ఈ క్రమంలో ఎన్.టి.ఆర్.జిల్లా ఏ.ఆర్ అడిషనల్ డి.సి.పి.గా పనిచేస్తున్న శ్రీ కుంభా కోటేశ్వర రావు నాన్ కేడర్ ఎస్.పి.గా పదోన్నతి పొంది పోలీస్ ట్రాన్స్పోర్ట్ ఆర్గనైజేషన్ (పి టి ఓ) కి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా బదిలీ చేయడం జరిగింది.కుంభా కోటేశ్వరరావు 1991 వ సంవత్సరంలో రిజర్వ్ సబ్–ఇన్స్పెక్టర్ ( ఆర్ ఎస్ ఐ) గా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించి, మూడు దశాబ్దాలకు పైగా 35 సంవత్సరాలపాటు పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో అంకితభావంతో పనిచేశారు. వారి సుదీర్ఘ అనుభవం, వృత్తి నైపుణ్యాన్ని గుర్తిస్తూ ప్రభుత్వం వారిని అడిషనల్ ఎస్.పి. హోదా నుండి ఎస్.పి. (నాన్ కాడర్) గా పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరు సర్వీస్ లో 120 రివార్డ్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే సేవా మరియు ఉత్తమ సేవా పతకం పొందారు. కుంభా కోటేశ్వర రావు డిపార్ట్మెంట్లో మంచి క్రమశిక్షణ,నిజాయితీ, నిబద్ధత గల పోలీస్ ఆఫీసర్ గా మంచి పేరు పొందటం జరిగింది. ఈయన యువకుడుగా ఉన్నప్పుడు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పలు పతకాలను గెలుచుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తరపున టెన్నిస్ ప్లేయర్ గా ఆల్ ఇండియా స్థాయిలో కూడా పతకాలు గెలుచుకోవటం జరిగింది. కుంభా కోటేశ్వరావు సీ ఏ ఆర్ అడిషనల్ డి సి పి విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గా బదిలీపై వెళుతున్న శుభ సందర్భముగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. అభినందనలు తెలిపారు.

## ఎరువులు విత్తనాల డీలర్లుతో సమావేశం

### పలు ఎరువులు దుకాణాలు తనిఖీలు





**సంగం మే 11 (వార్తాప్రభ)** నెల్లూరు జిల్లా సంగం మండల వ్యవసాయ కార్యాలయంలో కోవూరు ఏడిఏ అధ్యక్షతన ఎరువులు మరియు విత్తనాల డీలర్లకు సోమవారం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో డీలర్లు యూరియా కార్డు ద్వారానే రైతులకు అందించాలని తెలిపారు. అదేవిధంగా ఎరువులు కొనుగోలు మరియు అమ్మకాలు రోజువారి రిజిస్టర్లను ఎప్పటికప్పుడు రాసుకొని 15 రోజులకు ఒకసారి మండల వ్యవసాయ అధికారికి రిపోర్ట్ ఇవ్వాలని తెలిపారు.ఆక్వా రైతులకు కానీ పరిశ్రమలకు గాని యురియా మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి డీలర్లకు పలు సూచనలు చేశారు.వారి వెంట మండల వ్యవసాయ అధికారి శశిధర్ మరియు విస్తరణ అధికారి ఉన్నారు.

## సుష్మా గౌడ్ 27వ జన్మదిన సందర్భంగా పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాలు



**గుంటూరు టౌన్ మే 11:(వార్తా ప్రభ ప్రతినిధి)** జల్లెడ అన్నపూర్ణమ్మ గుర్తు గా సుష్మ గౌడ్ ఫౌండేషన్అధ్యక్షులు జల్లెడ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సుష్మ గౌడ్ ఫౌండేషన్ కార్యాలయం నందు ఇద్దరు వికలాంగులకు ట్రై సైకిల్ లు పంపిణి చేశారు. అలాగే వివిధ ప్రాంతం లో ఉన్న 100మంది నిరుపేదలకు ఆహార పంపిణి. నిర్వహించారు.ప్రతిభ కనపరిచిన 5గురు విద్యార్థుల కు 50000రూపాయలు స్కాలర్షిప్ లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ఉపాధ్యక్షులు నాగ వెంకట శివ ప్రసాద్, కార్యదర్శి జల్లెడ ఓంకారం,కోశాధికారి జల్లెడ జయ సుస్మిత రావు గౌడ్,ప్రధాన కార్యదర్శి జల్లెడ సుష్మా రావు గౌడ్ సహా కార్యదర్శి హరిత గౌడ్,రాష్ట్ర గౌడ సంగం అధ్యక్షులు వాకా రాంగోపాల్ గౌడ్ , కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గౌడ జన సేవ సమితి ఫౌండర్ ఉపాధ్యక్షులు.పామర్తి సాంబశివరావు, గీత బంధు సేవ ట్రస్ట్ ఫౌండర్ అధ్యక్షులు వీరంకి రంగారావు,.గౌడ ప్రబ ఎడిటర్ తాత సాంబశివరావు, కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సభ్యులు తాత వీర భద్ర రావు,. తాత కోటయ్య, వాకా మాధవ,పట్నాల ప్రసాద్ ,చిలక బిట్టు, తదితరులు, పెద్దలు పాల్గొన్నారు...

## కృష్ణలంక పరిధిలో రహదారి ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లకు జీబ్రా లైన్స్





**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రహదారి ప్రమాదాలను అరికట్టడానికి మరియు ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి.శ్రీమతి షిరీన్ బేగం ఐ.పి.ఎస్. పర్యవేక్షణలో తగిన చర్యలు చేపట్టారు.5 ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాల మురళి కృష్ణ , వారి సిబ్బంది మరియు మున్సిపల్ కార్పొరేషన్ (వి ఎమ్ సీ) అధికారుల సమన్వయంతో కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణలంక పోలీస్ స్టేషన్ సమీపం సత్యం గారి హోటల్ జంక్షన్ రాఘవయ్య పార్క్ ప్రాంతం అమెరికన్ హాస్పిటల్ రోడ్ మరియు ?వారధి జంక్షన్ ల వద్ద ఇటీవల ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లకు (వేగ నియంత్రకాలు) స్పష్టమైన పెయింటింగ్ జీబ్రా లైన్స్ వేయించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... "ప్రజా భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వాహనదారులకు స్పీడ్ బ్రేకర్లు స్పష్టంగా కనిపించక పోవడం వల్ల జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, రిఫ్లెక్టివ్ పెయింటింగ్‌ను వేయించడం జరిగిందని తెలిపారు. రాత్రి వేళల్లో వాహనదారులు స్పీడ్ బ్రేకర్లను గమనించకుండా అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ పెయింటింగ్ ద్వారా దూరం నుంచే వేగ నియంత్రకాలను గుర్తించి, వేగాన్ని తగ్గించడానికి అవకాశం ఉంటుంది. వాహనదారులు కూడా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది మరియు విఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## యన్‌సిసి శిక్షణ విద్యార్థుల జీవితాలను మలుస్తుంది

**- గ్రూప్ కెప్టెన్ కెవి. శ్రీనివాసు**







**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పది రోజుల పాటు ఉయ్యూరు శ్రీ విశ్వశాంతి హై స్కూల్ లో నిర్వహించిన యన్‌సిసి వార్షిక శిక్షణ శిబిరం ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న 8వ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్, గ్రూప్ కెప్టెన్ కెవి. శ్రీనివాసు మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో నియమబద్ధ ప్రణాళిక రూపొందించుకొని నైతిక విలువలు, క్రమశిక్షణ, ధైర్యసాహసాలతో ముందుకు సాగాలని సూచించారు. యన్‌సిసి శిక్షణ కేవలం పరేడ్‌లకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, దేశభక్తి వంటి విలువలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు.ఈ పది రోజుల శిబిరంలో మొత్తం 522 మంది యన్‌సిసి కేడెట్లు పాల్గొని డ్రిల్, ఆయుధ వినియోగం, మ్యాప్ రీడింగ్, సామాజిక సేవా కార్యక్రమాలు, విపత్తు నిర్వహణ, ఆరోగ్య అవగాహన వంటి పలు అంశాల్లో శిక్షణ పొందారు. శిబిరం విద్యార్థులకు అనేక జీవిత పాఠాలను నేర్పించిందని అయన తెలిపారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ద్వారా దేశానికి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని అయన ఆకాంక్షించారు. శిబిరంలో డ్రిల్, ఫైరింగ్, కల్చరల్ విభాగంలోనూ, ఆటలపోటీలలోను ప్రతిభ కనబరిచిన కేడెట్లకు ప్రశంసాపత్రాలు, మెమోంటోలు అందజేసారు. ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వశాంతి హై స్కూల్ డైరెక్టర్ మాదాల.....ఏ ఓ ఫ్లైట్ లెఫ్టినెంట్ సూరజ్ సింగ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ జాన్సన్, జూనియర్ వారెంట్ ఆఫీసర్లు కేఆర్ సూరజ్, రోషన్ ప్రభాత్, జీసీఐ హారిక, పిఐ స్టాఫ్ సిపిఎల్ అక్కోజం చౌబా సింగ్, సార్జెంట్లు బిస్ట్, దీపక్, కే. గోవిందరావు, కుశ్వాహా, సిపిఎల్ అభిషేక్, రాంబాబు, జైబీర్, అలాగే ఎన్సిసి అధికారులు బి. బ్రహ్మేశ్వర రావు, ఐ. శ్రీనివాస్, రవి, తిరుపతి రెడ్డి, ఫజులుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు తోలేటి శ్రీకాంత్**



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం తెలంగాణ పర్యటనలో భాగంగా దేశ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా దేశ ప్రజలు ఎవరు ఒక సంవత్సరం పాటు బంగారాన్ని కొనవద్దు అని చేసిన ప్రకటన ఇప్పటికే బంగారం రేటు విపరీతంగా పెరిగి పనులు లేక కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక స్వర్ణకారుల పరిస్థితి దయనీయంగా ఉన్న పరిస్థితుల్లో ప్రధాని ప్రకటన మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్లుగా ఉందని తోలేటి శ్రీకాంత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కావున రానున్న సంవత్సర కాలం పాటు బంగారం కొనుగోళ్లపై ప్రధాని ప్రకటనతో తీవ్రంగా తగ్గే అవకాశం ఉన్నందున ఈ రాష్ట్రంలో దాదాపు 5 లక్షల కుటుంబాలు ఈ స్వర్ణవృత్తి పైన ఆధారపడిన పరిస్థితి ఉంది .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్వర్ణకారులకు వడ్డీ లేని సబ్సిడీ రుణాలు మరియు ప్రత్యామ్నాయంగా ఆదాయ మార్గాలు చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన అన్నారు..ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇంతవరకు చేతివృత్తుదారులకు ఎటువంటి లబ్ధి చేకూర్చని పరిస్థితి ఉందన్నారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జగనన్న తోడు, చేదోడు పథకాలతో చేతివృత్తుదారులను ఆదుకున్న సందర్భం గుర్తు చేస్తున్నాం స్వర్ణకారులు ఈ దేశ సంస్కృతి సాంప్రదాయాలకు ఆనవాళ్లు కాబట్టి స్వర్ణకారుల యొక్క భవిష్యత్తును కాపాడాలి కావున స్వర్ణకారుల జీవన విధానం మెరుగుపరిచేందుకు తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు.

## అందరి రక్షకుడు ఆంజనేయుడు

**హిందూ ధర్మ రక్షకులు**



**చెరుకుపల్లి మండలం మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఐలవరం లో జరుగుతున్న హనుమత్ జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ శివశంకర గురుస్వామి హనుమాన్ చాలీసా ముగింపుఉత్సవానికి హాజరై హనుమాన్ చాలీసా స్వయంగా భజన సంకీర్తనలు చేసి ప్రేక్షకులను అలరింపజేశారు. వారు ఉపన్యసిస్తూ రామ భక్తుడిగా ఉన్న ఆంజనేయుడు శ్రీరాముని దగ్గర వరం తీసుకొని మనందరి రక్షకుడిగా ఉన్నారని అందుకే ఆంజనేయుని స్వామిగా పూజించి మనందరం రక్షణ పొందుతున్నామన్నారు. ప్రస్తుత సమయంలో హిందూ ధర్మ రక్షకులుగా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడవలసిన బాధ్యత కాపాడేవారు మహిళలే నన్నారు. హిందూ ధర్మాన్ని మహిళలు ఆచరిస్తూ భావితరాలు అందించే అవకాశం ఉన్నది మహిళలే నన్నారు ప్రపంచంలో హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు మించిన ధర్మం లేదన్నారు . ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నాగవల్లి దళార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొసనం శివ నాగ వరప్రసాద్ వాణి దంపతులు పూజా కార్యక్రమం నిర్వహించారు .మాచర్ల రంగారావు భజన బృందం భజన సంకీర్తనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌతరపు శివ శంకర సిద్ధాంతి, సుబ్రహ్మణ్యంప్రసాద్, వామనపల్లి కోటేశ్వరరావు, పన్నాపల్లి సత్యనారాయణ, కొసనం భాస్కర వెంకటరమణ, తమ్మన సాంబశివరావు, ఆకురాతి పూర్ణయ్య, అందే రవీంద్ర, బూర్లె అరుణకుమారి, హనుమాన్ చాలీసా భజన సంకీర్తనలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భజన సంఘాల వారు పాల్గొన్నారు

## సుజనా ఫౌండేషన్ మొబైల్ మెడికల్ క్యాంప్ కు రెండో రోజు సైతం ఆదరణ



**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గంలోని పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ మెడికల్ క్యాంపు రెండో రోజు కూడా కొనసాగింది. .. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ క్యాంపులో 37, 53 డివిజన్ల ప్రజలు విశేషంగా వైద్య సహాయం పొందారు.. .. వివిధ రకాల అనారోగ్యాలకు సంబంధించిన వైద్య పరీక్షలు, చికిత్స తో పాటు మందులు కూడా ఉచితంగా అంద చేశారు. ఈ క్యాంపులో వివిధ విభాగాల సీనియర్ వైద్యుల కన్సల్టేషన్ తో పాటు ఈసీజీ, ఎక్స్ రే, 2డీ ఎకో , తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.. శంకర్ నేత్ర చికిత్సాలయ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. పీవీఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి మెడికల్ టీమ్ క్యాంప్ కు సహకరించారు... ఈ కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ ప్రతినిధులు కిరణ్, వెంకట రమణ, హరీష్ , ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, సుజనా మిత్ర లు పాల్గొన్నారు.

## పంథా మార్చిన పశ్చిమ జోన్ పోలీసులు

**రౌడీలు సస్పెక్ట్ షీటర్ల్ కు డ్రగ్ టెస్టులు**





**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వెస్ట్ డివిజన్ పోలీసులు తమ పంథాను మార్చు కొన్నారు. ఎన్నో ఏళ్ళ గా ప్రతి ఆదివారం పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీలు, సస్పెక్ట్ షీటర్లు కి కౌన్సిలింగ్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఐతే ఈ ఆదివారం మాత్రం కొత్త రూటు లోకి వచ్చారు.విజయవాడ పశ్చిమ జోన్ ఎసిపి దుర్గారావు ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కొండలరావు, మరియు వారి స్టేషన్ ఎస్ఐ లతో కలిసి, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చెడు నడత కలిగిన షీటర్ లకు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో భాగంగా, డ్రగ్ టెస్ట్ చేసి పాజిటివ్ వచ్చిన షీటర్ లకు ఒక నెల తర్వాత మరలా డ్రగ్ టెస్ట్ నిర్వహిస్తామని, సదరు డ్రగ్ టెస్ట్ లో మరలా పాజిటివ్ వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.తాము డ్రగ్స్ రహిత సమాజం కోసం నిత్యం పాటు పడుతున్నామని దానికి స్థానిక ప్రజల సహాయ సహకారాన్ని అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అలాగే రాత్రి పది గంటల తర్వాత రోడ్లమీద తిరగడం గాని, ఆటోలలో కూర్చుని ఉండటం గాని, ఎటువంటి నేరాల్లో పాల్గొనడం వంటివి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని, వారి ప్రవర్తన మార్చుకుని సమాజంలోని వ్యక్తులతో సభ్యత గా మెలగాలని, శాంతిభద్రతల కు ఎటువంటి భంగం కలిగించరాదని, బాధ్యత గల పౌరులుగా బ్రతకాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వెస్ట్ జోన్ ఏ సీ పి దుర్గారావు, కొత్తపేట సి ఐ కొండలరావు, ఎస్ ఐ లు ,ఏ ఎస్ ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవితమ్మ ని మర్యాదపూర్వకంగా కలయిక

**వినతి పత్రాన్ని అందజేసిన ఏపీ రాష్ట్ర నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు**





**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ రాష్ట్ర నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు, తెలుగు యువత ,బీసీ సంక్షేమ సంఘం నాయకులు బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎస్ సవిత ని సోమవారం ఉదయం క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నగరాల కార్పొరేషన్ కి సంబంధించి ముఖ్యమైన అంశాలను వినతిపత్రం ద్వారా అందజేశారు.నగరాలు సామాజిక వర్గాన్ని బీసీ–(డీ) నుండి బీసీ–(ఏ) లోకి మార్చాలని కోరారు.కులగణాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా జనాభా దామాషా లెక్కల ప్రకారంగా తక్కువగా ఉన్న నగరాల కులం అతి చిన్న సామాజిక వర్గం అయి ఉండడం వల్ల బీసీ–డీ లో ఉన్నందువలన మిగిలిన వెనుకబడిన సామాజిక వర్గాల పోటీతో విద్య, ఉద్యోగ రాజకీయ సమీకరణాల్లో తమ సామాజిక వర్గానికి చెందవలసిన రిజర్వేషన్ నందు తీవ్రమైన పోటీ తత్వం నెలకొందని తద్వారా తాము మరింత వెనుకబడి పోతున్నామని తెలియజేశారు.ఏపీ రాష్ట్ర నగరాలు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో ఖాళీగా ఉన్న చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులను త్వరితగతిన భర్తీ చేయాలని, తద్వారా నగరాల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు దామాషా ప్రకారం బిసి సబ్ ప్లాన్ నిధులను విడుదల చేయాలని కోరడం జరిగింది.జనాభా పరంగా అతి చిన్న కులమైన నగరాల సామాజిక వర్గానికి బీసీ రక్షణ చట్టం వర్తించే ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బెవర సాయి సుధాకర్, సుఖాశి కిరణ్ కుమార్, పిళ్ళా కన్నమ నాయుడు, పిళ్ళా సూరిబాబు, కరణం దివాకర్ బాబు,నల్లానా వెంకునాయుడు.తెలుగు యువత జిల్లా సెక్రటరీ పైలా సతీష్, బంకా సురేష్,బొల్లు ప్రసాద్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలి

● ఎన్ హెచ్ 16 పై 6- లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణం ● కనకదుర్గ ఫ్లైఓవర్ నుండి గంగూరు వరకు ఎలివేటెడ్ కారిడార్ ● విజయవాడ మచిలీపట్నం సెక్షన్ యొక్క డి పి ఆర్ పునరుద్ధరించాలి ● ఢిల్లీలో సీఎం చంద్రబాబును కలిసి అభ్యర్థన తెలిపిన ఎంపీ కేశినేని చిన్ని

**ఢిల్లీ( ఎయిర్పోర్ట్) మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ ఎన్ హెచ్ 16 పై 6 లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణం మరియు కనకదుర్గ ఫ్లైఓవర్ నుండి బెంజ్ సర్కిల్ మీదుగా 14 కిలోమీటర్ల ఒక ఎలివేటర్ కారిడార్ను అభివృద్ధి చేయాలని విజయవాడ మచిలీపట్నం యొక్క డి పి ఆర్ ను పరిశీలించి త్వరితగతిన పనులు ప్రారంభించి నిర్మాణాలు వెంటనే చేపట్టాలని సీఎం చంద్రబాబును ఎంపీ కేశినేని చిన్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని ముఖ్యమంత్రి కి అభ్యర్థిస్తూ విజయవాడ బెంజ్ సర్కిల్ మరియు గన్నవరం విమానాశ్రయం మధ్య మార్గంలో తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ కొనసాగుతున్నందున విజయవాడలోని కొన్ని ప్రధాన కూడళ్ళలో వాహనాలు రాకపోకలు తరచుగా నిలిచిపోతున్నాయి దీనివలన దూర ప్రాంతాలు వెళ్లే వారికి సమయం చాలా ఆలస్యం అవుతుంది. అయితే మహానాడు జంక్షన్ నుండి నిడమానూరు రైల్వే వంతెన వరకు 6-లేన్ల ఫ్లైఓవర్ నిర్మాణానికి ఇప్పటికే ప్రాజెక్టు మంజూరు అయిందని కానీ నిర్మాణం ఇప్పటివరకు జరగడం మొదలు కాలేదని ఎంపీ చిన్ని సీఎంకు తెలియజేశారు ఈ నిర్మాణం త్వరగా చేపడితే ట్రాఫిక్ సమస్యను చాలావరకు నియంత్రించే అవకాశం ఉంటుందని ఎంపీ తెలిపారు. మరొకవైపు కనకదుర్గ ఫ్లైఓవర్ చివరి నుండి గంగూరు వరకు సుమారుగా 14 కిలోమీటర్ల పొడవైన



ఒక ఎలివేటర్ కారిడార్ను అభివృద్ధి చేయాలని ఎంపీ కేశినేని చిన్ని ప్రతిపాదన తెలిపారు. ప్రస్తుతం ఉన్న రహదారిపై రద్దీనీ తగ్గించడానికి ట్రాఫిక్ యొక్క తీవ్రతను మెరుగుపరచడానికి భద్రతను పెంచడానికి మరియు భవిష్యత్తు ట్రాఫిక్ అవసరాలు సైతం తీర్చడానికి ఇది చాలా అవసరమని మరొకవైపు మచిలీపట్నం పోర్ట్ కార్యకలాపాల తో



ముడిపడి ఉన్న పెరిగిన రవాణా దృష్టిలో ఉంచుకుంటే ఇది చాలా ముఖ్యమైనదని ఎంపీ వివరించారుఇక విజయవాడ మచిలీపట్నం సెక్షన్ యొక్క డిపిఆర్ ను పునరుద్ధరించాలని కూడా ఎంపీ చిన్ని ముఖ్యమంత్రికి తెలిపారు డిపిఆర్ ప్రస్తుతం40000 నుండి కిలోమీటర్లు63o700 వరకు ప్రతిపాదన చేశారు అయితే బెంజ్ సర్కిల్ మరియు గంగూరు మధ్య ఇప్పటికే ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ దృష్ట్యా కారిడార్ యొక్క సరైన ఏకీకరణ మరియు ప్రణాళికను నిర్ధారించడానికి డి పి ఆర్ పరిమితులను సవరించి కిలోమీటర్లు9o000 నుండి పరిగణలోకి తీసుకోవాలని ఎంపీ సీఎంను కోరారు. అయితే పైన తెలిపిన అభ్యర్థనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ సోమవారం నేషనల్ హైవే అధికారులతో జరగబోయే సమావేశంలో రాష్ట్రంలోని పలు అంశాలతో పాటు నేను అభ్యర్థించిన అంశాలను కూడా అధికారులతో చర్చించి త్వరితగతిన పనులన్నీ పూర్తయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అరుదైన రికార్డు

**నేషనల్ లెవెల్ ఎక్స్టన్నల్ అసెస్మెంట్ అండర్**





**చేజర్ల మే 11 (వార్తాప్రభ)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో 17.04.2026 నుంచి 30.04.2026 వరకు సెంట్రల్ ఎన్ క్యూఏఎస్ టీమ్ వారు కృష్ణ జిల్లా నందు ఒక పి హెచ్ సి మరియు ఏలూరు జిల్లా నందు రెండు పి హెచ్ సి లు మరియు నెల్లూరు జిల్లాలోని అర్బన్ పి హెచ్ సి వేదాయపాళెం మరియు చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఓపిడీ మరియు లేబర్ రూమ్ మరియు ఇండోర్ మరియు లాబొరేటరీ మరియు ఎన్ హెచ్ పి లను పరిశీలించినారు. ఈ సందర్భంగా చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 93.54 శాతం ముందు నిలిచినది అని నేషనల్ లెవెల్ ఎక్స్ టన్నల్ అసిస్ మెంట్ అండర్ ఎన్క్యూఏఎస్ వారు ఈ సందర్భంగా చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ శ్రీమతి శ్రీ మెహతాబ్ కి అదే విధంగా ఈ కార్యక్రమంలో సహాయసహకారాలు అందించిన డాక్టర్ శ్రీ నవీన్ కి మరియు వైద్య సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## శ్రీరాంపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం





**రెడ్డిగూడెం మే 11(వార్తాప్రభ ప్రతినిధి ):** మాతృ దినోత్సవం సందర్భంగా రెడ్డిగూడెం మండలం శ్రీరాంపురం గ్రామంలో ఎమ్ ఎన్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకరా కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ శిబిరాన్ని ఎమ్ ఎన్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి నాదెండ్ల చెన్నకేశవరావు, జానలపాటి వేణుగోపాల రెడ్డి, వెంకటస్వామి,అశోక రెడ్డి, సుబ్బారెడ్డి, చందా, సోమేశ్వరరావు, డేవిడ్, తదితరులు కలిసి ప్రారంభించారు. ఈ శిబిరం లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. మొత్తం 71 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొనగా, అందులో 16 మందికి కంటిచూపు సమస్యల కారణంగా కాంట్రాక్ట్ (క్యాటరాక్ట్) ఆపరేషన్లు అవసరమని వైద్యులు సూచించారు. అలాగే 21 మందికి కళ్ళజోడులు సిఫార్సు చేసినట్లు నాగేశ్వరరెడ్డి తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన మేయర్ గణేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్ కొత్తగూడెం కార్పొరేషన్ సుజాతనగర్ హై స్కూల్ నందు వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం కొత్తగూడెం మేయర్ మూడు, గణేష్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని మండల విద్యార్థిని ,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యోగ ,కరాటే ,రైటింగ్ ,ఇతర అన్ని క్రిడాలకు సంబంధించి శిక్షణ తీసుకోని అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని ,ఆటలు పిల్లలకు మానసిక ఉల్లాసాన్ని,ఆరోగ్యాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, లీలా , ఏఎంసి చైర్మన్ చింతలపూడి సుజాత హెచ్ఎం రామమూర్తి ,సింగభూపాలెం హెచ్ఎం సత్యనారాయన రెడ్డి ,ఉపాధ్యాయులు ఏ .నర్సింహారావు గారు,సిపిఐ మండల కార్యదర్శి కొమరి వీర హనుమంతరావు , సిపిఐ టౌన్ సెక్రెటరీ బొడ్డు కేశవరావు ,యోగ కోచ్ విజయ లక్ష్మి ,కరాటే కోచ్ ఇమాం ,విద్యార్థిని ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లాహ్ అనుమతి ఉన్నవారికే పవిత్రమైన మక్కా హజ్ యాత్ర

**విజయవాడ పశ్చిమ మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పవిత్రమైన మక్కా మసీదు హజ్ యాత్రకు పయనమవుతున్న వైయస్సార్సీపి సీనియర్ నాయకులు మునీర్ అహ్మద్ కిబాజీ బాబా ఘన సత్కారం చేశారు. పవిత్రమైన మక్కా హజ్ యాత్రకు బయలుదేరుతున్న ఆంధ్రప్రదేశ్ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ వైయస్సార్సీపి మైనారిటీ సీనియర్ నాయకులు మునీర్ అహ్మద్ ని లబ్బీపేటలోని వారి కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు. షేక్ సుభాని ఆధ్వర్యంలోముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు, సామాజిక కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పిపుష్పగుచ్చాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి మైనారిటీ బాజీ బాబా మాట్లాడుతూ పవిత్రమైన మక్కా హజ్ యాత్ర ప్రతి ముస్లిం జీవితంలో అత్యంత విశిష్టమైనదని తెలిపారు. ఇస్లాం ధర్మంలోని ఐదు ప్రధాన స్తంభాలలో హజ్ యాత్ర ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక కర్తవ్యమని పేర్కొన్నారు. అల్లాహ్ పిలుపు వచ్చిన వారికే ఈ అదృష్టం లభిస్తుందని, మక్కా మరియు మదీనా పవిత్ర స్థలాలను దర్శించడం ఎంతో భాగ్యమని అన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెనమలూరు నియోజకవర్గ అబ్జర్వేర్. మీరు హుస్సేన్ మాట్లాడుతూ. హజ్ యాత్ర మనిషిలో ఆత్మశుద్ధి,సహనం, సమానత్వ భావనలను పెంపొందిస్తుందని, ప్రపంచ నలుమూలల నుండి వచ్చే ముస్లింలు ఒకే వేదికపై ప్రార్థనలు చేయడం ఇస్లాం సౌభ్రాతృత్వానికి నిదర్శనమని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్ మాట్లాడుతూ. యాత్ర



విజయవంతంగా పూర్తిచేసుకుని క్షేమంగా తిరిగి రావాలని, రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని మునీర్ అహ్మద్ ని కోరారు. ఈ సందర్భంగామునీర్ అహ్మద్ మాట్లాడుతూ తనకు ఈ పవిత్ర హజ్ యాత్ర చేసే అవకాశం కల్పించిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, దేశం మరియు రాష్ట్ర ప్రజల శాంతి, అభివృద్ధి కోసం మక్కా మదీనాలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది ముక్తార్ అలీ, వైయస్సార్ ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఉస్మాన్. మైనారిటీనాయకులుబినియాషేక్. శంషుతదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ**




**ఇబ్రహీంపట్నం, మే 11(వార్తా ప్రభ ప్రతినిధి):** కార్మికులకు నష్టం చేకూర్చే , కార్మిక హక్కులు హరించే లేబర్ కోడ్స్ అమలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సిఐటియు కమిటీ పిలుపు మేరకు కొండపల్లి ఇండస్ట్రియల్ క్లస్టర్ సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ డివి కృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంస్తోందని, తక్షణమే వాటిని ఉపసంహరించుకోవాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ ని తిరస్కరించాలని డిమాండ్ చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే కార్మికులను బానిసలుగా చేసే, కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చే లేబర్ కోడ్స్ ను అమలు చేయడానికి నిబంధనలను విడుదల చేసిందని తెలిపారు. ఆ నిబంధనలు అమలైతే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని, హక్కులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ వేతనాల కోడ్ , పారిశ్రామిక సంబంధాలు కోడ్ , సామాజిక భద్రత , వృత్తి భద్రత పని హెల్త్ సంబంధాలు కోడ్ కార్మికులకు కనీస వేతనం అమలు కాని పరిస్థితి దాపరించిందన్నారు. 50 మంది లోపు ఈఎస్ఐపిఎఫ్ చెల్లించవద్దని నిబంధన కార్మికులకు తీవ్ర అభ్యంతరం అన్నారు. యూనియన్ పెట్టుకునే హక్కు ప్రతి కార్మికుడి ఉందని దాన్ని కాదనడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి ఏం సంబంధం అన్నారు. బేరసారాలు ఆడే హక్కును హరించడం భావ్యం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ గతంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేస్తూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని కార్మికుడికి శ్రమకు తగ్గ ఫలితాన్ని ఇవ్వకుండా లేబర్ కోడ్స్ అడ్డుకుంటాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్పిసిఎల్ యూనియన్ ప్రెసిడెంట్ టి రామరాజు , ముఠా యూనియన్ ప్రెసిడెంట్ గోపి , యు.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరంగా విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తాం

**నెల్లూరు జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల ఐపిఎస్**





**నెల్లూరు మే 11 (వార్తాప్రభ)** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 158 ఫిర్యాదులు స్వీకరించబడినవి. జిల్లాలో ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును మంచిగా పరిశీలించి పునరావృతం కాకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల ఐపిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించరాదని ప్రజలతో బాధ్యతాయుతంగా మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని ప్రతి ఫిర్యాదును సమగ్రంగా విచారించి చట్ట ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే అందిన ముఖ్య ఫిర్యాదులు ఈ విధంగా తెలియజేస్తూ కావలి వన్ టౌన్ పిఎస్ పరిధికి చెందిన పిర్యాది తన కుమారునికి రైల్వే ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి సికింద్రాబాద్‌కు చెందిన ప్రశాంత్ కుమార్ రూ.6 లక్షలు తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడని ఫిర్యాదు చేస్తూ విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. గూడూరు రూరల్ పిఎస్ పరిధికి చెందిన మహిళ 13.04.2026న తన నివాసంలో జరిగిన దొంగతనంలో నగదు బంగారం వెండి వస్తువులు అపహరించబడినట్లు తెలిపారు. ఈ ఘటనపై గూడూరు రూరల్ పిఎస్ లో కేసు నమోదైందని దర్యాప్తు వేగవంతం చేసి చోరీ సొత్తును రికవరీ చేయాలని కోరారు. బాలాజీ నగర్ పిఎస్ పరిధికి చెందిన వృద్ధుడు తన భార్యతో కలిసి వృద్ధాప్య సమస్యలతో బాధపడుతు న్నామని ఇటీవల తనకు చూపు మందగించిందని తెలిపారు. తమ కుమారులు తమను పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విచారణ జరిపి న్యాయం చేయాలని వినతి అందజేశారు. కలిగిరి పిఎస్ పరిధికి చెందిన పిర్యాది హైదరాబాద్‌కు చెందిన ఆకాటి దేవేంద్ర రెడ్డి యుకే వర్కింగ్ వీసా ఇప్పిస్తానని చెప్పి రూ.22 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఆరోపిస్తూ ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. కావలి టూ టౌన్ పిఎస్ పరిధికి చెందిన మహిళ తన భర్త మానసికంగా మరియు శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని పిల్లలను తనకు దూరం చేసి ఇంటి నుంచి పంపివేశాడని ఫిర్యాదు చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అజితా మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెబ్యూపిఎస్ డిఎస్పీ యు.సత్యనారాయణ మహిళా స్టేషన్ సిఐ సుబ్బారావు కంట్రోల్ రూమ్ సిఐ భక్తవత్సల్ రెడ్డి ఎస్బి 2 సిఐ శ్రీనివాస రెడ్డి మరియు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రసవత్తరంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**పురుషుల విభాగంలో బాపట్ల.. మహిళల్లో విజయనగరం జట్లు విజేతలు**

**దువ్వూరులో సందడి చేసిన 26 జిల్లాల క్రీడాకారులు**





**సంగం మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలంలోని దువ్వూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్ కబడ్డీ పోటీలు ఆదివారం ఉత్కంఠభరితంగా ముగిశాయి. నాలుగు రోజుల పాటు సాగిన ఈ పోటీల ఫైనల్స్‌కు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను అభినందించారు. మంత్రి తనయ లీలా కైవల్యా రెడ్డి స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు. మహిళల విభాగంలో విజయనగరం జట్టు అద్భుత ప్రదర్శనతో ప్రథమ స్థానం సాధించింది. శ్రీకాకుళం జట్టు ద్వితీయ స్థానంలో నిలవగా నెల్లూరు జట్టు తృతీయ స్థానం బాపట్ల జట్టు నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. పురుషుల విభాగంలో బాపట్ల జట్టు విజేతగా నిలిచి ప్రథమ స్థానం సాధించింది. నెల్లూరు జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలవగా పల్నాడు జట్టు తృతీయ స్థానం కృష్ణా జిల్లా జట్టు నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాయి. ఫైనల్ పోటీలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేశాయి. రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనగా క్రీడాభిమానులు భారీగా తరలివచ్చి పోటీలను ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలోని దువ్వూరు గ్రామం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాస్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. విజేతలు జాతీయస్థాయిలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

## చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అరుదైన రికార్డు

**నేషనల్ లెవెల్ ఎక్స్టన్నల్ అసెస్మెంట్ అండర్**

**చేజర్ల మే 11 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 17.04.2026 నుంచి 30.04.2026 వరకు సెంట్రల్ ఎన్ క్యూఏఎస్ టీమ్ వారు కృష్ణ జిల్లా నందు ఒక పి హెచ్ సి మరియు ఏలూరు జిల్లా నందు రెండు పి హెచ్ సి లు మరియు నెల్లూరు జిల్లాలోని అర్బన్ పి హెచ్ సి వేదాయపాళెం మరియు చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఓపిడీ మరియు లేబర్ రూమ్ మరియు ఇండోర్ మరియు లాబొరేటరీ మరియు ఎన్ హెచ్ పి లను పరిశీలించినారు. ఈ సందర్భంగా చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 93.54 శాతం ముందు నిలిచినది అని నేషనల్ లెవెల్ ఎక్స్ టన్నల్ అసిస్ మెంట్ అండర్ ఎన్క్యూఏఎస్ వారు ఈ సందర్భంగా చేజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ శ్రీమతి శ్రీ మెహతాబ్ కి అదే విధంగా ఈ కార్యక్రమంలో సహాయసహకారాలు అందించిన డాక్టర్ శ్రీ నవీన్ కి మరియు వైద్య సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

## పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెరగాలి

**ఇబ్రహీంపట్నం నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ స్కూటర్ల ఎంబిఎం ఆటోమొబైల్స్ ప్రారంభించిన అల్తాఫ్ బాబా**




**ఇబ్రహీంపట్నం, మే 11(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని తుమ్మలపాలెం గ్రామం వద్ద నూతనంగా ఎం బి ఎం ఆటోమొబైల్స్ పేరుతో ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూం ఏర్పాటు చేశారు. సోమవారం నాడు సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా షోరూంను ప్రారంభించారు. మొదటి వాహనం కొనుగోలు చేసిన మహిళ కస్టమర్ కు వాహనాని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలుష్యం తీవ్రంగా పెరుగుతున్న దృష్ట్యా పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలని తెలిపారు. అమరావతి అభివృద్ధి చెందుతుందని అందులో భాగం అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు ఇలాంటి షో రూములు ఏర్పాటు చేసుకొని స్వయం శక్తితో ఎదగాలని ఆకాంక్షించారు. షోరూం అధినేత మాలిక్ భాష మాట్లాడుతూ భూమి ఆటోమొబైల్స్ వారి నాణ్యమైన ఎలక్ట్రిక్ స్కూటర్లు మా షోరూం ద్వారా అందిస్తున్నామన్నారు. తక్కువ ధరలో ఎక్కువ నాణ్యత, మైలేజ్ తమ వాహనాల ప్రత్యేకత అని, వివిధ రకాల మోడల్స్ తో పాటు లోన్ సదుపాయం కూడా అందిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా మాతృ దినోత్సవం

**తల్లులతో కేక్ కట్ చేయిస్తున్న గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ ఎలీషా**



**ఇబ్రహీంపట్నం, మే 11(వార్తా ప్రభ ప్రతినిధి):** కేతనకొండ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చిలో మాతృ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ మోగులూరి ఎలీషా మాట్లాడుతూ తల్లుల ప్రేమ, త్యాగం, సేవలను గౌరవించే ప్రత్యేకమైన రోజు మదర్స్ డే అన్నారు. ఈ భూమి మీద ప్రేమకు అతిగొప్ప నిదర్శనం తల్లి అన్నారు. తల్లి జీవితం అంతా ప్రేమకు, త్యాగానికి నిదర్శనం అన్నారు. మదర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి తల్లులను శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సెక్రటరీ సుమలత, పెద్దలు అబ్రహాం, మాణిక్యరావు, డేవిడ్ రాజు, యోబు, హరీష్, ప్రభుదాసు, నాగరాజు, సంఘస్థులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం...

**10 కేజీల గంజాయి స్వాధీనం.. 11 మంది అరెస్ట్ చేసిన పోలీసులు...**




**మచిలీపట్నం మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగరంలోని ఇందిరమ్మ కాలనీలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న పక్కా సమాచారంతో పోలీసులు సోమవారం ఉదయం మెరుపు దాడులు నిర్వహించి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.మచిలీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు ఆధ్వర్యంలో బృందాలు ఖాళీ ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టగా, అక్కడ గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు గుర్తించారు. ఈ దాడుల్లో సుమారు 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని, 11 మంది ముద్దాయిలను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు మచిలీపట్నం ఇన్‌చార్జి డీఎస్పీ శ్రీనివాస్ వెల్లడించారు. గంజాయితో పట్టుబడిన 11 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు నగరంలో ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, గంజాయి విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సంగం బ్యారేజి నుంచి కావలి కాలువలకు సాగునీటి విడుదల

**రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి.... ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి**



**సంగం, మే 11 (వార్తా ప్రభ ప్రతినిధి)** : సంగం బ్యారేజి నుంచి కావలి కాలువలకు సాగునీటిని కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు టీడీపీ నాయకులు, కావలి కాలువ అధికారులు ఘన స్వాగతం పలికారు.రెగ్యులేటర్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఐఏబీ తీర్మానం ప్రకారం కావలి కాలువ ఆయకట్టు కింద ఉన్న సుమారు 78 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని జలాశయాలు నీటితో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం అయిన తర్వాత వరుణదేవుడు కూడా కరుణిస్తున్నాడని వ్యాఖ్యానించారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ హయాంలో రెండోసారి రెండో పంటకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు. ముందుచూపు కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడేనని కొనియాడారు. ఎలినీనో ప్రభావం వచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో రైతులు సాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.డబ్బు పోతే అప్పు తెచ్చుకోవచ్చు కానీ నీరు పోతే తిరిగి తెచ్చుకోలేం అంటూ నీటి విలువను వివరించారు. రైతులు దళారుల చేత మోసపోకుండా ప్రభుత్వం సీఎంఆర్ ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తోందని తెలిపారు.అలాగే వాటర్ మేనేజ్‌మెంట్ కోసం తప్పనిసరిగా లస్కర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.నీటి భద్రత కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సోమశిల ఎస్ఈ రమణారెడ్డి టీడీపీ నాయకులు సాగునీటి సంఘాల అధ్యక్షులు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలికిన బిజెపి నేత ఎం రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే 11 (వార్తాప్రభ)**:తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేందుకు హైదరాబాద్‌కు విచ్చేసిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ఘన స్వాగతం పలికారు.పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని పాల్గొని రాష్ట్ర అభివృద్ధిపై కీలక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ రవికుమార్ యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించగా,ఆయన హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని పేర్కొన్నట్లు తెలిపారు.భారీ సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు,ప్రజలు సభకు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని రవికుమార్ యాదవ్ తెలిపారు.

# శ్రేష్ఠమైన పుస్తకాలు

అమూల్యమైన పుస్తకాలు
కాంతులీనే కాగడాలు
అజ్ఞానాంధకారము తరిమి
బాగుచేయును జీవితాలు
పుస్తకాల పారాయణము
బహు శ్రేష్ఠమైన అలవాటు
పదును పెట్టును మేధస్సుకు
ప్రశాంతతనిచ్చును మనసులకు
బ్రతుకులో శ్రేయోభిలాషులు
ప్రకాశమానమైన తారలు
స్నేహితులే పుస్తకాలు
వెలిగిస్తాయి జీవితాలు
తోడొచ్చును ప్రయాణంలో
మేలు చేయును జీవితంలో
ఒంటరితనం పోగొట్టును
అమ్మ మాదిరి ఆదరించును
అనునిత్యమూ పఠించాలి



విజ్ఞానం పెంచుకోవాలి
పుస్తకాలతో అనుబంధము
రోజు రోజు పెరుగుతుండాలి
పుస్తకాలే లోకమవ్వాలి
హస్త భూషణమే కావాలి
పాఠకుల సంఖ్య పెంచాలి
పూర్వ వైభవమే తేవాలి

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఐదేళ్లుగా చుక్క నీరు లేదు.. మిషన్ భగీరథ పేరుకేనా?

**చర్చి గాగిల్లాపూర్‌లో ఖాళీ బిందెలతో మహిళల భారీ నిరసన**



**దుండిగల్, మే 11, (వార్తాప్రభ)** : "ప్రతి ఇంటికి నల్లా.. ప్రతి గొంతుకు కృష్ణా జలాలు" అంటూ గత ప్రభుత్వం చెప్పిన మాటలు ఈ ప్రాంతంలో నీటి మూటలుగానే మిగిలిపోయాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 214, చర్చి గాగిల్లాపూర్ కాలనీలో గత ఐదు సంవత్సరాలుగా తాగునీటి సమస్య తాండవిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంపై విసిగిపోయిన స్థానిక మహిళలు సోమవారం రోడ్డెక్కారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తూ మున్సిపల్ యంత్రాంగం తీరుపై ధ్వజమెత్తారు.

**మిషన్ భగీరథకు అందని కాలనీ** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామని ఘనంగా చెప్పుకుంటున్న మిషన్ భగీరథ పథకం ఈ కాలనీ వాసుల దరికి మాత్రం చేరలేదు. కాలనీలో పైపులైన్లు వేసినా, నల్లాలు బిగించినా అందులో నుంచి చుక్క నీరు రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లుగా తమ గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యారని, కేవలం ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడిగే నాయకులు, గెలిచిన తర్వాత తమ దాహార్తిని మర్చిపోతున్నారని స్థానికులు మండిపడుతున్నారు.

**ఖాళీ బిందెలతో మహిళల నిరసన – అధికారుల తీరుపై ఆగ్రహం** సోమవారం ఉదయం చర్చి గాగిల్లాపూర్ మహిళలు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఖాళీ బిందెలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "నీళ్లు లేక కిలోమీటర్ల దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. ప్రైవేట్ ట్యాంకర్ల మీద ఆధారపడలేక, ఆర్థికంగా భారమైపోతున్నాం. అధికారులు ఏసీ గదుల్లో కూర్చుని కాలం వెళ్లదీస్తున్నారు తప్ప మా కష్టాలు చూడటం లేదు" అని నినదించారు. అధికారుల ఇళ్లకు నీళ్లు రాకపోతే ఒక రోజు కూడా ఉండలేరు కదా, మరి మాకు ఐదేళ్లుగా నీళ్లు లేకపోయినా ఎందుకు స్పందించడం లేదని సూటిగా ప్రశ్నించారు.



**పాలకుల అలసత్వమే కారణం: నడికట్ల రోజా (బిజెపి మున్సిపల్ ఉపాధ్యక్షురాలు)**ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి దుండిగల్ మున్సిపల్ ఉపాధ్యక్షురాలు నడికట్ల రోజా మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల పైన, ప్రభుత్వం పైన నిప్పులు చెరిగారు.ఫిర్యాదులు బుట్టదాఖలు: "నీటి సమస్యపై ఇప్పటివరకు ఎన్నిసార్లు మున్సిపల్ కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడమే తప్ప, పరిష్కారం చూపడం లేదు. ఇది అధికారుల అసమర్థతకు నిదర్శనం."సవాల్: సర్వే నంబర్ 214 పరిధిలో పేద ప్రజలు నివసిస్తున్నారనే వివక్ష చూపుతున్నారా? అని ఆమె ప్రశ్నించారు. ఐదేళ్లుగా ఒక సమస్యను పరిష్కరించలేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఆందోళన హెచ్చరిక: ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి యుద్ధ ప్రాతిపదికన పైపులైన్ పనులు పూర్తి చేసి, మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

**అధికారుల మొండి వైఖరి – ప్రజల ఇబ్బందులు** చర్చి గాగిల్లాపూర్ ప్రాంతంలో ఉన్న కూలీలు, సామాన్య మధ్యతరగతి ప్రజలు ప్రతి నెల వేల రూపాయలు ఖర్చు చేసి ప్రైవేట్ నీటి ట్యాంకర్లను కొనుగోలు చేస్తున్నారు. ఇప్పటికే వేసవి తీవ్రత పెరుగుతుండటంతో పరిస్థితి మరింత జటిలంగా మారుతోంది. రాతపూర్వకంగా ఇస్తున్న ఫిర్యాదులను అధికారులు కనీసం పరిశీలించడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

**డిమాండ్లు:** 1. వెంటనే సర్వే నంబర్ 214 లో మిషన్ భగీరథ కనెక్షన్లు పునరుద్ధరించాలి.
2. కాలనీలో శాశ్వత తాగునీటి పైపులైన్ల నిర్మాణం చేపట్టాలి. 3. తాగునీటి సమస్య తీరే వరకు మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటిని సరఫరా చేయాలి. 4. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, మహిళా మోర్చా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు. "నీళ్లు ఇవ్వండి – ప్రాణాలు కాపాడండి" అంటూ చేసిన నినాదాలు ఆ ప్రాంతంలో మిన్నంటాయి.

# మొఘులపహాడ్‌లో గ్రామసభ!!

**● యాష్ డైక్ కోసం భూ స్వాధీనం ● ఎన్టీపీసీ ప్రాజెక్ట్ అధికారుల చర్చలు ● వినిపించిన స్థానిక ప్రజల ఆందోళనలు ● పరిహారం, అభివృద్ధి, ఉపాధి డిమాండ్ ● డిమాండ్లపై అధికారుల హామీలు**

**పెద్దపల్లి/ గోదావరిఖని: మే 11 (వార్తాప్రభ ప్రతినిధి)** మొఘులపహాడ్ గ్రామంలో సోమవారం ఎన్టీపీసీ తెలంగాణ స్టేజ్--II థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (3x800 మెగావాట్లు) కోసం యాష్ డైక్ నిర్మాణానికి అవసరమైన భూముల స్వాధీన ప్రక్రియలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. భూ స్వాధీన చట్టం ప్రకారం జరుగుతున్న ఈ ప్రక్రియలో భాగంగా 2024 సెప్టెంబర్ 5న గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాగా, సెప్టెంబర్ 13న స్థానిక పత్రికల్లో ప్రచురించారు. ఈ క్రమంలో మే 11, 2026న పెదపల్లి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్ గంగయ్య అధ్యక్షతన గ్రామసభ జరిగింది. సుమారు 300 మంది గ్రామస్థులు హాజరై తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. భూముల స్వాధీనానికి తగిన పరిహారం, గ్రామాభివృద్ధి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని వారు కోరారు. అధికారులు భూ స్వాధీన ప్రక్రియను ప్రజలకు వివరించి, అందిన ప్రతిపాదనలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు. సమావేశానికి అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్, ఎన్టీపీసీ డీజీఎం (హెచ్ఆర్) ప్రవీణ్ కె. చౌదరి, కుందనపల్లి సర్పంచ్ కోమురయ్య, అంతర్గాం ఎస్ఐ వెంకట్, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. గ్రామస్థుల ఆందోళనలను శ్రద్ధగా విని, పరిహారం, అభివృద్ధి, ఉపాధి అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా ప్రజలతో ప్రభుత్వ యంత్రాంగం నేరుగా సంభాషణ




జరిపి, వారి అభిప్రాయాలను నమోదు చేసింది. గ్రామసభలో ప్రజలు తమ సమస్యలను బహిరంగంగా వ్యక్తపరచడం ద్వారా పారదర్శకతకు అవకాశం కలిగింది. యాష్ డైక్ నిర్మాణం వల్ల గ్రామానికి కలిగే ప్రభావాలను గ్రామ ప్రజలకు వివరించారు. అధికారులు ప్రజలతో చర్చించి, భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలకు మార్గదర్శకంగా ఈ సమావేశం ఉపయోగపడనుంది. గ్రామసభలో ప్రజల హాజరు, చర్చలు, సూచనలు భూ స్వాధీన ప్రక్రియలో కీలక పాత్ర పోషించాయి. ఈ సమావేశం ద్వారా ప్రజల ఆందోళనలు, అభిప్రాయాలు అధికారులకు చేరాయి.

# యాదవ్ ఛలో మంగళగిరి

**మే 31 న యాదవ మహా ధర్నా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ.**



**విజయవాడ, మే 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**: ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస్ యాదవ్ యాదవ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ మహాధర్నా పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ కార్పొరేషన్ కు 6 వేల కోట్లు నిధులు కేటాయించాలని, అమరావతి రాజధానిలో 10 ఎకరాల భూమిలో 100 కోట్లు రూపాయలు తో యాదవ భవనం మరియు యాదవ విద్యార్థులు కు హాస్టల్ భవనం నిర్మాణం చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో సంపదను సృష్టించే సత్తా గల యాదవ జాతి కుటుంబ సభ్యులకు పాడి పరిశ్రమ కోసం గొర్లు మేకలు మరియు ఆవులను మరియు గేదెలను కొనుగోలు చేయడానికి ఎటువంటి హామీ లేని సబ్సిడీలతో కూడిన బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ "మే 31 వ తేదీన ఛలో మంగళగిరి" యాదవ మహాధర్నా కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది యాదవ కుటుంబ సభ్యులు పాల్గొని యాదవ మహా ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు యారాకుల తులసి రామ్ యాదవ్, ఆవుల వీర శేఖర్ యాదవ్, డాక్టర్ కతారి రామ కృష్ణ యాదవ్, మేకల గురవారావు యాదవ్, కొరసిక వెంకట గద్దయ్య యాదవ్, తులసీ రామ్ యాదవ్, ముద్దాడ గణేష్ భవాని యాదవ్, సోము, మహేశ్వరరావు యాదవ్, రమేష్ యాదవ్, గవినీ శివ శంకర్ యాదవ్, భోగి భిక్షా రావు యాదవ్, భాస్కర్ రావ్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ మహాధర్నాను యాదవ్ సంఘీయులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికీ పలువురు విరాళాలు



**పెనుగంచిప్రోలు, మే 11( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం మియాపూర్ లో ఉన్న సి ఎస్ ఆర్ ఇన్ఫ్రా కంపెనీవారు శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 25 వేల రూపాయలు, గో సంరక్షణకు 12,500 రూపాయలు, శ్రీ స్వామివారి బంగారు తలపాగా తయారు పథకమునకు 12,500 రూపాయలు అందచేయగా, ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామస్థులు పసల జగదీష్ కనకదుర్గ దంపతులు వారి కుమారుడు యగ్నేష్ బర్త్‌డే సందర్భంగా శ్రీ అమ్మవారి అన్నదాన పథకములకు 10వేల రూపాయలు, శ్రీ స్వామివారి బంగారు తలపాగ తయారు చేయుటకు 10వేల రూపాయలు లు మరియు తెలంగాణ



రాష్ట్రం హైదరాబాద్ నగరం నాగోల్ కు చెందిన మేకపోతుల కృష్ణదీప్, కీర్తి దంపతులు శ్రీ అమ్మవారి దేవస్థానం గోసంరక్షణకు 10వేల రూపాయలు విరాళముగా ఆలయ డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి బి మహేశ్వర్ రెడ్డి ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ చుంచు రమేష్ బాబు సమక్షంలో అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్ధ ప్రసాదములు అందజేశారు..

# కెడిసిసిబి ఆధ్వర్యంలో చలివేంద్రం

**ప్రారంభించిన చైర్మన్ చిట్టిబాబు**




**ఇబ్రహీంపట్నం, మే 11 (వార్తా ప్రభ ప్రతినిధి)**:కృష్ణాజిల్లా సహకార కేంద్రబ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కొండపల్లి పురపాలక చైర్మన్ మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ వేసవి లో పాద దారులకు, వాహనదారులకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగ పడతాయని అన్నారు.ఇబ్రహీంపట్నం పీఏసీఎస్ అధ్యక్షులు కోయా నెహ్రూ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు విపరీతంగా ఉన్నాయని ఏదైనా అవసరం ఉంటే తప్ప అనవసరంగా బయట తిరిగవద్దని సూచించారు.వడ దెబ్బ తగిలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బయటకు వచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.వేసవి కాలంలో దాహం అధికంగా వేస్తుందని,చలివేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల కొద్ది మంది దాహార్తిని తీర్చేందుకు ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు.చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి మునిసిపాలిటీ వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్ చనుమోలు నారాయణ,రావి మణిరాజ్, పులి దాసు, కెడిసిసిబి చీఫ్ మేనేజర్ స్వరూప, సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేకుండా స్కూల్ కాలేజీ బస్సులు రోడ్డుపైకి వస్తే చర్యలు

**నిమ్రా కళాశాలలో బస్సులు తనిఖీ ఆర్టీఏ అధికారులు**




**ఇబ్రహీంపట్నం, మే 11 (వార్తా ప్రభ ప్రతినిధి):** కళాశాలలు, పాఠశాలల బస్సుల ఫిట్నెస్, వాహనరికార్డులు సక్రమంగా లేకుండా రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని ఆర్టీఏ అధికారులు హెచ్చరించారు. 2026-27 విద్యా ఏడాది ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కళాశాలల బస్సుల తనిఖీల్లో భాగంగా స్థానిక నిమ్రా కళాశాల ప్రాంగణంలో రవాణా శాఖ అధికారులు ఉదయ్ సాయిప్రసాద్, ఎండీ ఆలీ సోమవారం బస్సుల తనిఖీ చేపట్టారు. విద్యా సంస్థలకు చెందిన బస్సులను క్షుణ్ణంగా పరిశీలించారు. బస్సుల ఫిట్నెస్, బ్రేక్ సిస్టమ్, టైర్ల కండిషన్ తో పాటు ఎమర్జెన్సీ ఎగ్జిట్ పనితీరు, అగ్నిమాపక పరికరాలు, ప్రథమ చికిత్స కిట్ వంటి భద్రతా ప్రమాణాలు. రికార్డులు పరిశీలించారు. బస్సులోకి వెళ్లి కొలతలు తీసుకుని డోర్లు సీట్లు నిబంధనల మేరకు ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు.. డ్రైవర్లు. సిబ్బందికి అగ్నిమాపక పరికరాల వాడకంపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనానికి వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైజ్ తప్పనిసరిగా ఉండాలన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే ఏ వాహనాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని రవాణా శాఖ అధికారులు స్పష్టం చేశారు.

# టీడీపీ కార్యకర్త గోవర్ధన్ కు నివాళ్లు అర్పించిన టీడీపీ నేత చింతల



**పెనుగంచిప్రోలు, మే 11( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలో గత 9 రోజుల క్రీతం అనారోగ్యం తో మృతి చెందిన పంచాయతీ పారిశుధ్య కార్మికుడు గుజర్లపూడి గోపి కుమారుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్త గోవర్ధన్ పెద్ద కర్మ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ కుటుంబానికి పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్నీ మండల ప్రెస్ క్లబ్ కార్యదర్శి బోళ్ల రవికుమార్ ద్వారా గోవర్ధన్ కుటుంబానికి అందజేశారు. అనంతరం గోవర్ధన్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు ముళ్లగిరి రాంబాబు, గుజర్లపూడి విష్ణు, ఉదయ బాబు, వీరయ్య, గోపి( యోగి), కత్రేనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరిగడ్డి వామి దగ్ధం.. ఆవేదనలో దళిత రైతు



**ఆత్మకూరు మే 11 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు మండల కేంద్రంలో స్థానిక దళితవాడకు చెందిన కన్నెమరకల వెంకటస్వామి (తండ్రి రామయ్య) రెండు ఎకరాల గడ్డి వామి 270 కట్టలు సోమవారం సాయంత్రం దగ్ధమైంది.స్థానిక అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన ప్రాంతానికి చేరుకున్న అగ్నిమాపక అధికారులు సిబ్బందితో కలిసి వచ్చి మంటలను అదుపుచేశారు. మంటలు వరిగడ్డి వామికి నలువైపులా అంటుకోవటంతో లాభం లేకుండా పోయింది డెబ్భై వేల రూపాయలకు పైగానే ఆస్తి నష్టం జరిగినట్లు భావిస్తున్నారు. వెంకటస్వామి ఎద్దులను మేపుకోవడానికి తెచ్చుకున్న పశుగ్రాసం అగ్నికి అహుతి కావడంతో దళిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ప్రమాదానికి గల స్పష్టమైన కారణాలు తెలియాల్సి ఉంది. కావాలనే ఎవరో వరిగడ్డి వామిని అంటించి ఉంటారని అనుమానిస్తున్నారు. అధికారులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాగితం కళ : పేపర్ సూపర్



**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** కాగితం కళ అనేది.. బతుకు బాట వేసిన సాధనం. ఎంతో మందికి స్ఫూర్తినిస్తున్న ఉత్తేజం.. సమ్మర్ క్యాంపు లో భాగంగా గుడివాడ –శాఖా గ్రంథాలయం రాజేంద్రనగర్ నందు విద్యార్థులకు రిటైర్డ్ హెచ్ఎం శ్యామ్ పేపర్ క్రాఫ్ట్ నేర్పించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహిణులు, విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేందుకు, ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ఉపయోగపడేలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకరాలు పి. శాంతి విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## బాదం జ్ఞాపకార్థం పేదలకు భోజనాలు అభినందనీయం



**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** బాదం వరప్రసాద్ జ్ఞాపకార్థం అయన సోదరుడు కృష్ణారావు అధ్వర్యలో అన్న క్యాంటిన్‌లో ఉదయం టిఫిన్, మధ్యహణం బోజనం, రాత్రి టిఫిన్ ఉచితం పేదలకు అందజేయడం అభినందనీయమాని రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ వైస్ చైర్మన్ గోకవరపు సునీల్ అన్నారు. సోమవారం స్థానిక రాంబ్రహ్మం పార్కులోని అన్న క్యాంటీన్‌లో బాదం వరప్రసాద్ జ్ఞాపకార్థం ఉచితంగా భోజనలను అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీనల ద్వార ఎంతో మంది పేదలకు కడుపు నిపుతునరన్నారు. ప్రత కుటుంబంలో ఎన్నో శుభాకార్యలు చేసుకోవడం జరుగుతుందని, అలాంటి కార్యక్రమంలో జరుపుకునే వారు అన్న క్యాంటీనల ద్వారా భోజనం ఉచితంగా అందిస్తే దేవుడు మన కుటుంబాలను అశ్వరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్య ప్రముఖులు మాటూరి రంగనాథ్, తిరివీధి సుబ్బారావు, బేజం బాజేశ్వరరావు, మురళీ, రఘు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణ కోసమే రేడియం స్టాపర్లు



**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఎస్పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 స్టాపర్లు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ ఎన్.చంటి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆదివారం రాత్రి రూరల్ మండంలోని బొమ్ములూరు బైపాస్ క్రాస్ రోడ్డు వద్ద 10 రేడియం స్టాపర్లను ఏర్పాటు చేయిడం జరిగిందన్నారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలన్నారు. రాత్రి సమయంలో ప్రమాదాలను తగ్గించేందుకు రేడియం స్టాపర్లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో తాలుకా పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గీతా గోవిందం సేవా సమితి ఆధ్వర్యంలో మే 24న యాదవ, కురవ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



**తిరుపతి,మే 11 (వార్తాప్రభ) :** గీతా గోవిందం సేవా సమితి సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన యాదవ, కురవ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు గీత గోవిందం సేవా సమితి అధ్యక్షులు బాల గుర్రప్ప యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలోని తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, రైల్వే కోడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు ఈ ప్రోత్సాహక కార్యక్రమానికి అర్హులని తెలిపారు. పదో తరగతిలో రాష్ట్ర సిలబస్‌లో 500 మార్కులకు పైగా, సీబీఎస్ఈలో 400 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులతో పాటు, ఇంటర్ రెండో సంవత్సరం రాష్ట్ర సిలబస్‌లో 900 మార్కులకు పైగా, సీబీఎస్ఈలో 400 మార్కులకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్, ఫైల్, సర్టిఫికెట్‌లను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు తమ మార్కుల మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు ప్రతులను మే 15లోపు నిర్వాహకులకు పంపించి నమోదు చేసుకోవాలని కోరారు. సొసైటీ సభ్యుల నిర్ణయం మేరకు ఎంపిక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వివరాలకు బాల గుర్రప్ప యాదవ్ (9676688444), కాకులూరు గుణశేఖర్ యాదవ్ (8748051114), సి. మునీంద్రన్ యాదవ్ (9441492596)లను సంప్రదించాలని సూచించారు.

## ఈనెల 15న దేవస్థానం పాత ఇత్తడి బహిరంగ వేలం

**నందివాడ,మే 11 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా, నందివాడ మండలం, పోలుకొండ గ్రామంలో వేంచేసియున్న శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానం నకు చెందిన పాత ఇత్తడి బహిరంగ వేలం ఈనెల 15వ తేదీన నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంIIలకు తనిఖీ అధికారి దేవదాయ ధర్మదాయ శాఖ గుడివాడ వారీ సమక్షంలో అమ్మబడునని పేర్కొన్నారు. కావున ఆసక్తి కలవారు రూ. 5,000/- లు ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చునని, ఇతర వివరములు పాట కాలమందు చదివి వినిపించబడునని కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి సత్య కుమార్ యాదవ్

**అవనిగడ్డ,మే 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలతో పాటు ఆరోగ్య వ్యవస్థపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి ఇంటి ముంగిట అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మోపిదేవి మండలం రావివారిపాలెం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) రూ .40 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తు భవనాన్ని సోమవారం మధ్యాహ్నం అవనిగడ్డ నియోజకవర్గ శాసనసభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం చల్లపల్లి ప్రభుత్వ వైద్య శాల ఆవరణలో బయో వ్యర్థాల నిర్వహణ నిర్మాణాన్ని , లక్ష్మీపురం లో ఆయుష్ ఆరోగ్య మందిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుంచి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నిర్మాణాలకు నిధులు అందుతున్నప్పటికీ, గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో నిర్మించాల్సిన 10,032 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో కేవలం 3,105 మాత్రమే నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎన్‌హెచ్ఎమ్, 15వ ఫైనాన్స్ కమిషన్, పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద ఒక్కో ఆరోగ్య మందిర్‌కు రూ. 55 లక్షల చొప్పున మొత్తం రూ. 1,200 కోట్ల వ్యయంతో 4,500 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా 168 బీపీఎచ్‌యూలను కూడా నిర్మించామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 2020, 2021, 2022 సంవత్సరాల్లో 88 కొత్త పీహెచ్‌సీల మంజూరుకు జీవోలు జారీ చేసినప్పటికి నిధులు మాత్రం విడుదల చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదనంగా మరో 12 పీహెచ్‌సీలు కలిపి మొత్తం 100 పీహెచ్‌సీలకు ఒక్కోదానికి రూ. 1.95 కోట్ల చొప్పున మొత్తం రూ. 195 కోట్ల నిధులు మంజూరు చేసి, టెండర్లు పిలిచి నిర్మాణ పనులు ప్రారంభించామని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బందిపై గౌరవం పెరిగిందని, దీనికి నిదర్శనంగా ఆస్పత్రుల్లో ఓపీ, ఐపీ సంఖ్యలు పెరగడం, అలాగే డయాగ్నస్టిక్ పరీక్షలు దాదాపు 50 శాతం పెరగడం నిలుస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం ఆయుష్ వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని,



కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నేషనల్ ఆయుష్ మిషన్ కింద గత రెండేళ్లలో రూ. 350 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా రెండు ఆయుర్వేద మెడికల్ కాలేజీలు, ఒక యునాని మెడికల్ కాలేజీ, ఒక నేచురోపతి మెడికల్ కాలేజీ మంజూరు చేసినట్లు వెల్లడించారు. అలాగే ఆరు ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రులను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 17 టీచింగ్ ఆస్పత్రులను పటిష్ట పరచే దిశగా చర్యలు చేపట్టామని, గత రెండేళ్లలో 8,600 మంది వైద్య సిబ్బందిని నియమించామని తెలిపారు. ఆస్పత్రులకు అవసరమైన పరికరాలను అందజేస్తున్నామని చెబుతూ చల్లపల్లి సీహెచ్‌సీలో డెంటల్ చైర్, ఆపరేషన్ థియేటర్ పరికరాలు, మోర్చరీ ఫ్రీజర్ వంటి సదుపాయాలను ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. వైద్యులు, సిబ్బంది వృత్తి ధర్మం పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని ప్రభుత్వం స్పష్టం చేయడంతో వైద్య సేవల్లో గణనీయమైన మార్పు వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఆరోగ్యవంతమైన సమాజం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ 30 పడకల చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన స్థాయిలో గదులు, పరికరాలు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిగా ప్రమోట్ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సివిల్ సర్జన్ (గైనకాలజిస్ట్), సివిల్ సర్జన్ (జనరల్ సర్జన్), ఫిజియోథెరపిస్ట్ పోస్టులు భర్తీ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రైవేట్ భాగస్వామ్యంతో నియోజకవర్గానికి ఒక వంద పడకల ఆసుపత్రి నిర్మించాలనే నిర్ణయం తీసుకున్న



నేపథ్యంలో చల్లపల్లిలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ఖాళీ స్థలంలో ఆసుపత్రి కేటాయించాలని కోరారు. చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అవసరాల ప్రతిపాదనలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్.డీ.ఏ ప్రభుత్వంలో ప్రధాని మోడీ సహకారంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వ నిధులతో నియోజకవర్గంలో 14 నూతన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 15 ఆరోగ్య కేంద్రాలను పూర్తి చేస్తున్నామన్నారు. రెండు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు నిర్మించామన్నారు. కేంద్రం నుంచి మంత్రి సత్య కుమార్ యాదవ్ రాష్ట్రంలో వైద్యరంగ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సాధిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల వైద్యానికి అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నారని, ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా నియోజకవర్గంలో 53వేల మందికి రూ. 105 కోట్ల విలువైన చికిత్సలు అందించినట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 1,392మందికి రూ. 11.50 కోట్లు ఆర్థిక సహాయం అందించినట్లు వివరించారు. కేంద్ర నిధులతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ ద్వారా పెద్ద ఎత్తున తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రతిపాదనల పట్ల రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించి, వాటిని సాకారం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో ఇంచార్జి డిఎంహెచ్ డాక్టర్ ప్రేమ్ చంద్, ఆరోగ్య శాఖ అధికారులు వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## డా. కర్రేటి శ్రీ కృష్ణ ఆధ్వర్యంలో హోమియో పిల్స్, మజ్జిగ పంపిణీ





**నందివాడ, మే 11 (వార్తాప్రభ) :** నందివాడ మండలం, తుమ్మలపల్లి గ్రామం నందు "బలరామసేన" ఆధ్వర్యంలో 2000 మందికి మజ్జిగ పంపిణీ మరియు 500 హోమియో పిల్స్ వాహనదారులకి, గ్రామస్తులకు అందజేయడం జరిగింది. సేవా తత్పరులు డాక్టర్ కర్రేటి శ్రీకృష్ణ యాదవ్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్వీఎల్ నరసింహారావు,సాదం భవాని శంకర్, చేబోయిన దుర్గాప్రసాద్, తట్టు కోళ్ల లోకేష్ యాదవ్, నరదల జగన్మోహన్రావు, గంగుల మాధవరావు, దిమ్మిటి హర్ష , మాడపాటి వంశీకృష్ణ, మసి ముక్కు శ్రీనివాసరావు, పుట్టి నాగ కుమార్, పిల్లి బాలాజీ పాల్గొన్నారు. వాహన చోదకులకు ఆపి మరీ మూడు గంటలు నిర్విరామంగా మజ్జిగ పంపిణీ మరియు మందులు అందించడం జరిగింది.

# చంద్రగిరి పీజీఆర్ఎస్ అస్తవ్యస్తం..

● సమస్యల కంటే అధికారులే పెద్ద సమస్య ● ఫోన్లలో మునిగిన అధికారులు... సమస్యలతో వచ్చిన ప్రజలకు నిరాశ



**చంద్రగిరి,మే 11 (వార్తాప్రభ) :** ప్రజల సమస్యలను నేరుగా విని తక్షణ పరిష్కారం చూపించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం చంద్రగిరిలో సోమవారం నిరాశాజనకంగా సాగింది. ప్రజల సమస్యలను వినాల్సిన అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం కార్యక్రమానికి వచ్చిన ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్‌కు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలనే ఆశతో పెద్ద సంఖ్యలో హాజరవుతుంటారు. అయితే సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో అధికారుల వైఖరి పూర్తిగా భిన్నంగా కనిపించిందని పలువురు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమ సమస్యలను వివరిస్తున్న సమయంలో కొందరు అధికారులు మొబైల్ ఫోన్లలో మాట్లాడటం, మరికొందరు ఆన్లైన్ పనుల్లో నిమగ్నమై ఉండటం కనిపించింది. సమస్యలు వింటున్నామనే భావన కూడా లేకుండా వ్యవహరించడం ప్రజల్లో అసహనాన్ని రేకెత్తించింది. తాసిల్దార్ సమక్షంలోనే ఈ పరిస్థితి నెలకొనడం చర్చనీయాంశంగా మారింది. తాసిల్దార్ పక్కనే కూర్చున్న కొందరు అధికారులు కాలు మీద కాలు వేసుకుని నిర్లక్ష్యంగా వ్యవహరించడం గమనించిన ప్రజలు అధికారుల పనితీరుపై మండిపడ్డారు. ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటున్నామనే బాధ్యత లేకుండా, ప్రజా సమస్యల పట్ల కనీస గౌరవం చూపకుండా వ్యవహరించడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక పూర్తి స్థాయి అధికారులు సమయానికి హాజరుకాకపోవడం కూడా ప్రజలను తీవ్ర అసంతృప్తికి గురిచేసింది. ఉదయం ప్రారంభం కావాల్సిన కార్యక్రమానికి పలువురు అధికారులు 11 గంటల తర్వాత రావడం గమనార్హం. దీంతో గంటల తరబడి వేచి చూసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. "ప్రజల సమస్యలు వినేందుకు వచ్చే అధికారులు సమయపాలన పాటించకపోతే ఇక సమస్యల పరిష్కారం ఎలా జరుగుతుంది?" అంటూ పలువురు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఒక్క తాసిల్దార్ మాత్రమే చురుకుగా వ్యవహరిస్తూ ప్రజల వినతులు స్వీకరించినట్లు కనిపించిందని అక్కడికి వచ్చిన వారు తెలిపారు. మిగతా అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల పీజీఆర్ఎస్ అసలు ఉద్దేశ్యం నీరుగారుతోందని అభిప్రాయపడ్డారు. కొంతమంది అధికారులు సంవత్సరాల తరబడి తాసిల్దార్ కార్యాలయంలోనే కొనసాగుతున్నారని, దీని వల్ల బాధ్యతారాహిత్యం పెరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకేచోట ఎక్కువకాలం పనిచేయడం వల్ల ప్రజల సమస్యల పట్ల చిత్తశుద్ధి తగ్గిపోయిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ లక్ష్యం నెరవేరడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనే నమ్మకంతో వచ్చిన ప్రజలు నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పీజీఆర్ఎస్ కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద శాంతి హోమం

–ఘనంగా జరుగుతున్న 25 వ హనుమజ్జయంతి ఉత్సవాలు




**హనుమాన్ జంక్షన్, మే 11 (వార్తాప్రభ) :** దేవాదాయ శాఖ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో హనుమాన్ జంక్షన్ లో ఉన్న ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద 7 వ తేదీ నుంచి జరుగుతున్న 25 వ హనుమజ్జయంతి సోమవారం నాటికి ఆరవ రోజుకు చేరుకున్నాయి. సోమవారం ఉదయం స్వామి వారి పాదాల చెంత అర్చకులు ప్రత్యేక పూజలు, దాతల గోత్రనామంతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి దేవాలయం వెనుక కళా వేదికపై నవకలశ స్తపన, స్వామి వారికి సింధూరార్చన నిర్వహించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీతాని తారకేశ్వరరావు, ధర్మకర్తల మండలి అధ్యక్షులు వేమూరి శ్రీనివాసరావు దంపతులు,ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు వడ్డి వాసవీ దేవి,ధర్మకర్తల మండలి సభ్యులు అక్కపోలు సునీత, మూల్పూరి గోపీచంద్,పాబోలు లక్ష్మీప్రియ,కొక్కిరపాటి రామచంద్రయ్య, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు మారేపల్లి సీతారామాజాచార్యులు ఆధ్వర్యంలో శ్రీమాన్ మారేపల్లి శ్రీనివాసా చార్యులు, గొట్టిపాళ్ల శ్రీనివాసాచార్యులు,పవన్ తదితరులు నిర్వహించారు.

## ఎ.ఎన్.ఆర్. ఎం.బి.ఎ. విద్యార్థుల పారిశ్రామిక సందర్శన




**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** పరిశ్రమలను సందర్శించడం వలన ఎం.బి.ఎ. విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ వస్తుందని ఎ.ఎన్.ఆర్. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ అన్నారు. విద్యార్థులు కృష్ణాజిల్లా పెరికిగూడెం లోని వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భముగా సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ వేదాతం మాట్లాడుతూ పరిశ్రమల నిర్వహణలో ప్రత్యక్ష జ్ఞానం సంపాదించడం వలన విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంపోదించు కుంటారన్నారు. ఈ సందర్భంగా టైల్స్ తయారీ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. వెన్నర్ సిరామిక్స్ లిమిటెడ్ లో టైల్స్ లో వివిధ రకాలు తయారు చేయడం ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కె. ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎం.బి.ఎ విభాగాధిపతి డాక్టర్ ఎం.బి. సువర్చల, ఎం.బి.ఎ. అధ్యాపకులు లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం, వి. నాగేంద్ర కుమార్, విద్యార్థులను పర్యవేక్షించారు.

## పిజిఆర్ఎస్‌లో ఏడు గ్రీవియన్స్ అప్లికేషన్స్



**గుడివాడ,మే 11 (వార్తాప్రభ) :** సోమవారం ఉదయం గుడివాడ పురపాలక సంఘం అసిస్టెంట్ కమీషనర్ & కమీషనర్ (ఐ/సి) చాంబర్ నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 7 గ్రీవియన్స్ అప్లికేషన్స్ వచ్చియున్నవి. ఇందులో ఇంజినీరింగ్ విభాగమునకు 3 అప్లికేషన్స్, టిడ్కోకు రెండు అప్లికేషన్స్ మరియు హెల్త్ సెక్షన్ విభాగము నకు రెండు అప్లికేషన్స్ వచ్చియున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ & కమీషనర్ (ఐ/సి) పి. శ్రీనివాసరావు, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎన్. శివాజీ, మున్సిపల్ మేనేజర్ బి. నిర్మలకుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి యేసు బాబు, రెవిన్యూ ఆఫీసర్ ఎం.ఆర్.వి ప్రసాద్, అక్కౌంట్స్ అఫీసర్ జి.టి.నాయుడు మరియు వివిధ సెక్షన్లు సిబ్బంది పాల్గొన్నారు.

## గీతాపారాయణంలో కృత్తివెన్ను మండల మహిళలకు గోల్డ్ మెడల్..




**కృత్తివెన్ను,మే 11 (వార్తాప్రభ) :** మైసూర్ శ్రీ దత్త పీఠం వారు నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పారాయణంలో కృత్తివెన్ను మండలానికి చెందిన ఇద్దరు మహిళలకు గోల్డ్ మెడల్ సాధించారు. కృత్తివెన్ను గ్రామానికి చెందిన ఉటుకూరి గిరిజాలక్ష్మీ, లక్ష్మీపురం గ్రామానికి చెందిన పులగం శ్యామల వీరు ఇరువురు గోల్డ్ మెడల్ సాధించారు. ఇటీవల మైసూర్ దత్త పీఠం వారి నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఇరువురు ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా మైసూర్ దత్త పీఠంలో సచ్చిదానంద సద్గురు స్వామీజీ చేతుల మీద వీరు ఇరువురు మెడల్ తో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గోల్డ్ మెడల్ తీసుకున్న ఊటుకూరి గిరిజాలక్ష్మి, పులగం శ్యామల ను పుర ప్రముఖులు హిందూ బంధువులు స్థానికులు అభినందించారు....

# చెక్ డ్యాం ధ్వంసంతో 1700 ఎకరాల ఆయకట్టు బీడు భూమిగా మారుతుంది

- పంచాయతీకి చెందాల్సిన రూ.20 లక్షలు ఏమయ్యాయో విచారణ జరపాలి
- చిన నందిగామ గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది
- అంటురోగాలతో ప్రజలు విలవిలలాడుతు న్నారు
- సమస్యలు పరోష్కరించపోతే రైతులతో కలిసి చెక్ డ్యాం వద్దే ధర్నా చేస్తాం
- ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పెండెం రాజేంద్ర ప్రసాద్







**జి.కొండూరు,మే 11 (వార్తాప్రభ) :** కోతుల వాగుపై ఉన్న చెక్ డ్యాం ధ్వంసం అవ్వడంతో 1700 ఎకరాల ఆయకట్టు క్రమేణ బీడు భూమిగా మారుతుందని ఎన్టీఆర్ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పెండెం రాజేంద్ర ప్రసాద్ అన్నారు.సోమవారం రాజేద్రప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ గత ఏడాది వరదలకు కోతుల వాగుపై ఉన్న చెక్ డ్యాం పూర్తిగా కొట్టుకుపోయిందనీ,దీంతో పెద్ద చెరువు కింద 1200 ఎకరాలు, మర్ల చెరువు కింద 500 ఎకరాలు మొత్తం 1700 ఎకరాల్లో సాగునీటి కొరతతో రైతులు వరి పంట వేయలేక పోతున్నారని తెలిపారు.ప్రభుత్వం స్పందించి చెక్ డ్యాం పునః నిర్మించాలని, లేనిపక్షంలో జోగి రమేష్ నాయకత్వంలో రైతులతో కలిసి చెక్ డ్యాం వద్దే మహాధర్నా చేస్తామన్నారు.

**పంచాయతీకి చెందాల్సిన రూ.20 లక్షలు ఏమయ్యాయో విచారణ జరపాలి..** గత సంవత్సరం చిన నందిగామ గ్రామం లో ఇటుక బట్టీలకు మట్టి తవ్వకాలకు సంబంధించి గ్రామ పంచాయతీ అభివృద్ధి నిమిత్తం వసూలు చేసిన సుమారు రూ.20 లక్షలు పంచాయతీ ఖాతాలో జమ కాలేదని రాజేంద్రప్రసాద్ ఆరోపించారు.ఆ రూ. 20 లక్షలు ఏమయ్యాయో, దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే సమగ్ర విచారణకు ఆదేశించి, ఆ నిధులను గ్రామ పంచాయతీకి జమ చేయించాలని,ఆ నిధులతో డ్రైనేజీలు, వీధి దీపాలు లాంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు.

**చిన నందిగామ గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది:** గ్రామంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని,అంటురోగాలతో ప్రజలు విలవిలలాడు తున్నారని పెండెం రాజేంద్ర ప్రసాద్ వెల్లడించారు. పంచాయితీలో నిధుల కొరత వల్ల గ్రామంలో డ్రైనేజీ కాలువల్లో పూడిక తీతపనులు నిలిచి పోయాయని, మురుగునీరు రోడ్లపైకి వచ్చి, దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడుతు న్నారని అన్నారు.వెంటనే పంచాయితీకి ప్రత్యేక నిధులు మంజూరు చేసి పారిశుధ్య పనులు చేపట్టాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# దుండిగల్‌లో విషాదం..

## డబుల్ బెడ్‌రూమ్ భవనంపై నుండి పడి వలస కూలీ మృతి

- కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై వెల్లువెత్తుతున్న అనుమానాలు..
- మండిపడుతున్న బిజెపి నాయకులు



మొదటి అంతస్తు పై నుండి

**దుండిగల్,మే 11 (వార్తాప్రభ) :** దుండిగల్ చర్చి గాగిల్లాపూర్ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ స్థలంలో ఘోర ప్రమాదం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న మధ్యప్రదేశ్‌కు చెందిన వలస కూలీ రవి మోబియా (46) భవనం పైనుంచి పడి ప్రాణాలు కోల్పోయాడు. అయితే, ఈ ఘటనలో కాంట్రాక్టర్ వ్యవహరించిన తీరు పలు అనుమానాలకు తావిస్తోంది.

**అసలేం జరిగింది?..** మధ్యప్రదేశ్ రాష్ట్రం బాలాఘాట్ ప్రాంతానికి చెందిన రవి మోబియా దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ పనుల్లో కూలీగా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో, మద్యం మత్తులో మొదటి అంతస్తులో భోజనం చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని తోటి కార్మికులు మోటారు సైకిల్‌పై మేడ్చల్ లోని మెడిసిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11:40 గంటలకు రవి మృతి చెందాడు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు.

**వెల్లువెత్తుతున్న అనుమానాలు - కాంట్రాక్టర్ నిర్లక్ష్యం:** ఈ ఘటనలో కాంట్రాక్టర్ బాధ్యతారాహిత్యంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి: అంబులెన్స్ ఎందుకు పిలవలేదు?: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని అంబులెన్స్‌లో కాకుండా బైక్ పైన తీసుకువెళ్లడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఫిర్యాదులో జాప్యం:** రాత్రి చనిపోతే మరుసటి రోజు వరకు ఫిర్యాదు చేయకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**గుట్టుచప్పుడు కాకుండా తరలింపు?:** శవాన్ని ఎవరికీ తెలియకుండా సొంత ఊరికి తరలించేందుకు కాంట్రాక్టర్ ప్రయత్నించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**భద్రతా లోపం:** నిర్మాణ స్థలంలో ఎలాంటి భద్రతా చర్యలు లేకపోవడం, కార్మికుల కదలికలపై నిఘా లేకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.

**బిజెపి నాయకుల ఆగ్రహం:** ఈ ఘటనపై స్థానిక బిజెపి నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. నిర్మాణ స్థలంలో కనీస భద్రత లేకపోవడం వల్లే కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు స్పందించని కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే మృతుడి కుటుంబానికి భారీ నష్టపరిహారం చెల్లించి, న్యాయం చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



కింద బండరాయిపై పడి మృతి



మృతి పై ఆందోళన చేస్తున్న బిజెపి నాయకులు

# రాజన్న ఫౌండేషన్‌కు జాతీయ స్థాయి అవార్డు



**తిరుపతి,మే 11 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతాల్లో విద్య మరియు నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న రాజన్న ఫౌండేషన్ కు జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక గౌరవం లభించింది.న్యూఢిల్లీ లోని హయత్ సెంట్రిక్ హోటల్‌లో మే 11న నిర్వహించిన గ్లోబల్ సి ఎస్ ర్ ఢ ఇ ఎస్ జి సమ్మిట్ అండ్ అవార్డ్స్ -- 2026 కార్యక్రమంలో లి"బెస్ట్ రూరల్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ ఆఫ్ ది ఇయర్ -- 2026 (ఎడ్యుకేషన్ ఢ స్కిల్ డెవలప్‌మెంట్) అవార్డును స్పెషల్ ఇంపాక్ట్ అవార్డ్స్ విభాగంలో రాజన్న ఫౌండేషన్ అందుకుంది. ఈ కార్యక్రమాన్ని మార్కెటింగ్ అండ్ బ్రాండ్ హెనాకోస్ సంస్థ నిర్వహించింది.ఈ అవార్డును రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మరియు ప్రముఖ సేవాభావి వేద్ భూషణ్ సమక్షంలో ప్రదానం చేయగా, రాజన్న ఫౌండేషన్ తరఫున హెడ్ శ్రీ సతీష్ రాళ్లపల్లి స్వీకరించారు.ఈ సందర్భంగా రాజన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు గల్లా రామచంద్ర నాయుడు మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ మరియు ఆత్మవిశ్వాసాన్ని అందించడం ద్వారా వారి జీవితాల్లో స్థిరమైన మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో రాజన్న ఫౌండేషన్ పనిచేస్తోంది. అమర రాజా గ్రూప్స్ ఛైర్మన్ గల్లా జయదేవ్ మాట్లాడుతూ, "సమాజ అభివృద్ధి అనేది కేవలం కార్పొరేట్ బాధ్యత మాత్రమే కాదు, అది ఒక దీర్ఘకాలిక కట్టుబాటు. గ్రామీణ యువతకు విద్య మరియు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చు. గ్రామీణ యువతకు విద్య, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాజన్న ఫౌండేషన్ చేస్తున్న కృషి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకోవడం విశేషం.

# సర్క్యులర్ ఎకానమీ విధానంతో రాష్ట్రంలో మెరుగైన పారిశ్రామిక వృద్ధి

- కలెక్టర్ల సదస్సులో సీఎం ప్రశంసలు పొందిన పశ్చిమ గోదావరి 'వేస్ట్ టు వెల్త్' మోడల్






**అమరావతి,మే 11 (వార్తాప్రభ) :** పశ్చిమ గోదావరి జిల్లా యంత్రాంగం ప్రవేశపెట్టిన "సర్క్యులర్ ఎకానమీ బ్లూప్రింట్" రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రెండు రోజుల క్రితం జరిగిన కలెక్టర్ల సదస్సులో కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ చదలవాడ నాగరాణి చేసిన ఈ ప్రజెంటేషన్ సదస్సులోని ప్రభుత్వ కార్యదర్శులను, ఇతర జిల్లాల కలెక్టర్లను, అమాత్యులను విశేషంగా ఆకర్షించింది. స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకు ంది. ఈ నేపథ్యంలో ఇదే తరహా నమూనాలను జిల్లాల వారీగా అమలు చేసే దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయం, ఆక్వా, పశు సంవర్ధక రంగాల్లో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను పరిశ్రమలు, విద్యుత్, ఇంధనం, ఎగుమతి ఉత్పత్తులుగా మార్చే అవకాశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి మార్గదర్శకాలు సిద్ధం చేయాలన్న సూచనలు వినిపిస్తున్నాయి. కలెక్టర్లు, పరిశ్రమల నిపుణులు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కాలుష్య నియంత్రణ మండలి ప్రతినిధులు కలిసి జిల్లా వారీగా "సర్క్యులర్ ఎకానమీ" ప్రణాళికలు రూపొందిస్తే ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**దేశంలోనే మిగిలే సంపద..** సాధారణంగా పెద్ద పరిశ్రమలు, విదేశీ పెట్టుబడులు వచ్చినప్పుడు ఉత్పత్తి ఇక్కడ జరిగినా, సాంకేతికత, యంత్రాలు, బ్రాండ్లు, మార్కెటింగ్ వ్యవస్థలు మాత్రం బహుళజాతి సంస్థల చేతుల్లోనే ఉంటాయి. దీంతో చివరికి భారీ స్థాయిలో లాభాలు కూడా విదేశాలకు వెళ్లిపోతుంటాయి. స్థానిక ప్రజలకు పరిమిత ఉపాధి మాత్రమే మిగులుతుంది. కానీ పశ్చిమ గోదావరి ప్రతిపాదించిన "సర్క్యులర్ ఎకానమీ" మోడల్ పూర్తిగా భిన్నంగా ఉంది. రాష్ట్రానికి అన్ని విధాలా మేలు చేసేదిగా ఉంది. స్థానికంగా లభించే వరి ఊక, రొయ్యల వ్యర్థాలు, పశువులు, కోళ్ల ఎరువు, కోకో, వ్యవసాయ అవశేషాలనే ముడి పదార్థాలుగా ఉపయోగించి ఎక్కడికక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయడం దీని ప్రధాన లక్ష్యం. అంటే రైతు వద్ద నుంచి వచ్చిన వ్యర్థం స్థానిక పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుంది. అదే గ్రామీణ యువతకు ఉపాధి ఇస్తుంది. తయారైన ఉత్పత్తి ద్వారా వచ్చిన ఆదాయం మళ్లీ అదే ప్రాంత ఆర్థిక వ్యవస్థ పురోగమనానికి దోహదం చేస్తుంది. ఈ విధానంలో పెట్టుబడులు, ఉత్పత్తి, ఉపాధి, లాభాలు అన్నీ రాష్ట్రానికే దక్కుతాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు, చిన్న పరిశ్రమలు, మహిళా సంఘాలు, రైతు సమాఖ్యలు నేరుగా లాభపడే అవకాశం ఉంటుంది. అంటే "వేస్ట్ టు వెల్త్" మాత్రమే కాదు... "లోకల్ రిసోర్సెస్ టు లోకల్ ప్రాస్పెరిటీ" అనే కొత్త ఆర్థిక సూత్రానికి పశ్చిమ గోదావరి కలెక్టర్ చదలవాడ నగ్గరాణి మోడల్ నాంది పలుకుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయం, పరిశ్రమలు, పునరుత్పాదక ఇంధనం, మహిళా సాధికారత అన్నింటినీ కలిపిన సమగ్ర నమూనాగా కలెక్టర్ల సదస్సులో ఈ ప్రజెంటేషన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

**వ్యవసాయం నుంచి పరిశ్రమలకు..** పశ్చిమ గోదావరిలో వరిని కేవలం ఆహార పంటగా కాకుండా పరిశ్రమల ముడి పదార్థంగా కూడా ఉపయోగించే ప్రణాళికను అధికారులు వివరించారు. వరి ఊక నుండి విద్యుత్ ఉత్పత్తి, సిలికా, ప్రాక్టికల్ బోర్డ్స్, ప్లైవుడ్ పర్నిచర్ తయారీ, తవుడుతో నూనె ఉత్పత్తి చేస్తున్నారు. అలాగే వరి గడ్డితో ఎథనాల్ తయారీ అవకాశాలను పరిశీలిస్తున్నారు.

**ఆక్వా వ్యర్థాలతో ఎగుమతులు..** జిల్లాలో రోజూ ఉత్పత్తి అవుతున్న 30 నుంచి 40 టన్నుల చేపలు, రొయ్యల వ్యర్థాలను ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్, జెలిటిన్ వంటి విలువైన ఉత్పత్తులుగా మార్చే ప్రణాళికను ప్రతిపాదించారు. రొయ్య పొట్టు, చేపల పొలుసులతో విభిన్న ఎగుమతి ఉత్పత్తులు తయారు చేసి ఆక్వా రంగ ఆదాయాన్ని గణనీయంగా పెంచే అవకాశాలు ఉన్నాయి.

**బయోగ్యాస్, సేంద్రియ వ్యవసాయం..** పశుసంవర్ధక రంగంలో భాగంగా వచ్చే రెండేళ్లలో 40 వేల బయోగ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని జిల్లా యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. పశువులు, కోళ్ల ఎరువుతో వంటగ్యాస్ , సేంద్రియ ఎరువుల తయారీ ఫలితంగా సహజ వ్యవసాయానికి కూడా ప్రోత్సాహం లభిస్తుంది.

**మహిళల ఆధ్వర్యంలో పరిశ్రమలు..** స్థానికంగా పండే కోకోతో డ్వాక్రా మహిళలు చాక్లెట్ తయారీ యూనిట్లు నిర్వహిస్తున్నారు. తాడేపల్లిగూడెంలోని "చోకో టేల్స్", ఉండి మండలంలోని "ది స్లో బీన్" వంటి బ్రాండ్లు ఇప్పటికే లక్షల రూపాయల టర్నోవర్ సాధిస్తున్నాయని కలెక్టర్ తన ప్రజెంటేషన్‌లో వివరించారు.

**పెట్టుబడిదారుల ఆసక్తి..** భీమవరంలో ఇటీవల నిర్వహించిన సమావేశంలో రైస్ మిల్లర్లు, ప్రజాప్రతినిధులు వేస్ట్ టు వెల్త్ పరిశ్రమల్లో పెట్టుబడులకు ముందుకు రాగా ఈ క్రమంలో 500 యూనిట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం దాదాపు రూ.60 కోట్ల పెట్టుబడులకు ఆసక్తి వ్యక్తమైనట్లు వెల్లడించారు. వికేంద్రీకృత పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలను ఒకే ప్రాంతంలో కేంద్రీకరించకుండా తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం నియోజకవర్గాల్లో ల్యాండ్ పూలింగ్ ద్వారా చిన్న పరిశ్రమల క్లస్టర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.

**జీరో వేస్ట్ జిల్లా లక్ష్యం: నాగరాణి ..** వ్యవసాయ జిల్లా అనే గుర్తింపుతోనే కాకుండా "జీరో వేస్ట్ ఇండస్ట్రియల్ హబ్"గా పశ్చిమ గోదావరిని తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రతి వ్యర్థాన్ని ఆదాయ వనరుగా మార్చే ఈ నమూనా భవిష్యత్తులో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.


# కృష్ణా స్ఫూర్తి

## జలధార – జలహారతి విజయగాథ

మండలం : పామర్రు

గ్రామ పంచాయతి : పసుమర్రు

జలధార జలహారతి అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన పథకం తాగునీటి పథకం.

ఈ గ్రామంలో చెరువును ఉపాధి హామీ పథకం ద్వారా త్రవ్వించుకోవడం వలన నీటిని నిల్వ చేసుకోవచ్చును.

**ఉపయోగాలు:** 1. ఆ నీరు భూమి లోనికి ఇంకి భూమి లోని నీటి శాతాన్ని పెంచటం జరుగుతుంది.

2. చెరువులో నిలువ చేసుకున్న నీటిని పంటలు ఎండిపోకుండా కాపాడుకోవటం కోసం మరియు త్రాగునీటి అవసరాల కోసం ఉపయోగపడుతుంది.





పని మొదలైనప్పటి నుండి డిపార్ట్ మెంట్ యొక్క సూచనలు సలహాలు ద్వారా ఈ గ్రామంలో చెరువును పూర్తీ చేసుకొనే విధంగా సహాయ సహకారాలు అందించడం జరిగినది. మరియు బిల్లులు ప్రభుత్వం ద్వారా ఇప్పించడం జరుగుతుంది.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి హామీ శ్రామికులతో చెరువును త్రవ్వించు కోవడం జరుగుతుంది.

చెరువును త్రవ్వించుకోవడం వలన పంట పొలాలకు మరియు త్రాగుటకు నీళ్ల సకాలంలో అవసరమైనప్పుడు ఉపయోగించుకోవడం జరుగుతుంది..

వర్షపు నీటిని సంరక్షించడం ద్వారా భూగర్భజలాలు నింపడానికి మరియు వాటిని తిరిగి ఉపయోగించుకోవడానికి ఉపయోగపడుతుంది.

ఈ గ్రామంలోని ప్రజలు ఆర్థిక పరిస్థితుల నుంచి మెరుగుపడుతారు. దీని వలన గ్రామ పంచాయతికి ఆదాయం వస్తుంది.

**యం.జి.యన్.ఆర్.ఇ.జి.యస్ సంబంధిత అధికారి: అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, మొబైల్ : +91- 9100973941**


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188